ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 22, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు చేయండి

- సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష



2వ పేజీలో...

## పరీక్షల.. సెంట్

ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వంసిద్ధం

- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు పరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- మొదటి సంవత్సరం 10,200 మంది, ద్వితీయ సంవత్సరం 9277 మంది విద్యార్థులు

మార్చి 18 నుంచి పదవ తరగతి పరీక్షలు

- పరీక్షలు రాయనున్న 12,341 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 303 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

అధికారులతో సమీక్షించిన కలెక్టర్

ఈ నెల 28 నుంచి ఇంటర్, మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు



కొత్తగూడెం, ఫిబ్రవరి 21-(ప్రభాతవార్త): విద్యార్థులకు పరీక్షల సమయం ఆసన్నమైంది. ఈ నెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానుండగా .. మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలను విజయవంతం చేసేందుకు ఆయా శాఖల వారీగా అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేయగా.. పరీక్షల గడువు దగ్గర పడిన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు కూడా ప్రత్యక్ష పర్యవేక్షణకు నడుం బిగించారు. ఈ మేరకు కలెక్టర్ డా.ప్రియాంక అల పరీక్షల నిర్వహణపై బుధవారం సమీక్ష నిర్వహించారు.

2వ పేజీలో...



8వ పేజీలో...

## పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

- మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష
- డీపీఆర్ తయారు చేయాలని అధికారులను ఆదేశించిన తుమ్మల

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : కాకతీయ రాజులు నిర్మించిన వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మంత్రి



## లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకతాటిపై నడిపిస్తా
- కష్టపడ్డ ప్రతికార్యకర్తకూ ఫలితం దక్కుతుంది
- కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటా
- రాబోవు రోజుల్లో భవిష్యత్తు మీదే
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల

రఘునాథపాలెం ప్రభాతవార్త ,ఫిబ్రవరి 21:

16 లో..

## పసికందుల పాలిట యమకింకరులు

గర్భస్థ శిశువును చిదిమేస్తున్నారు

- చర్లలో జోరుగా అబార్షన్‌లు
- గ్రామీణ వైద్యులు(ఆర్ఎంపీ)ల ఆగడాలకు అంతేలేదు
- ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల్లో కిట్ల విక్రయాలు
- గుట్టుచప్పుడు కాకుండా తతంగం
- డ్రగ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీల్లో బట్టబయలు
- నాలుగు మెడికల్ షాపులు సీజ్

చర్ల, ప్రభాతవార్త : దైనందిన జీవనంలో డబ్బే ప్రధానంగా పసిగుడ్డుల (పిండం నుండి పసికందులా రూపాంతరం చెందకముందే) పాలిట యమకింకరులుగా మారారు కొందరు ప్రబుద్ధులు. "మనిషి జీవితంలో చేసిన పాపపుణ్యాలు లెక్కించి యముడు పరలోకంలో శిక్ష వేస్తాడు" అని అంటుంటారు. కానీ గ్రామీణ ప్రాంతంలో కొందరు యమభటులు గ్రామీణ వైద్యుల రూపంలో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. వీరు అభం శుభం తెలియని ఇంకా తల్లి పొత్తిళ్ళలో గర్భస్త శిశువుగా రూపాంతరం చెందకముందే చిదిమేస్తూ పసిగుడ్డుల ప్రాణాల పాలిట యమభటులుగా మారారు. ఇటువంటి కర్కోటకులకు డబ్బే ప్రధానంగా మారింది. గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్ చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు.

2వ పేజీలో...



# పరీక్షల స్టంట్

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 'పది' పరీక్షలు నిర్వహించాలి

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశం
- మార్చి 18 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు
- పరీక్షలు రాయనున్న 12,341 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 303 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ప్రియాంక ఆల

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు బుధవారం ఐడీవోసీ కార్యాలయంలోని మినీ సమావేశమందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో ఆమె సమీక్షించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించబడతాయని, పరీక్షా సమయాలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని అన్నారు. ఫస్ట్ లాంగ్వేజ్‌కు సమయం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు సమయం ఉందని, సైన్స్ పేపర్ 1,2 వేరువేరు రోజుల్లో ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తం 12,341 మంది విద్యార్థుల్లో బాలురు 5900 మంది, బాలికలు 6441 మంది పరీక్షకు హాజరుకానున్నారన్నారు. ఈ పరీక్షలకు గాను 303 పరీక్షా కేంద్రాలను, ప్రశ్నాపత్రాలు భద్రపర్చడానికి 23 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహనకు గాను చీఫ్ సూపరింటెండెంట్‌లు 73 మంది, డిపార్ట్‌మెంటల్ అధికారులు 73 మంది, ఇన్విజిలేటర్ 720 మంది, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 5 నియమించినట్లు చెప్పారు. సీసీ కెమేరాల ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ విధించాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, ప్రాతమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బసునసలను ఏర్పాటు చేయాలన్నారు. ఇతర డిపోల నుంచి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లు లేఖలు రాయాలని చెప్పారు. విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వొద్దని, పరీక్షలకు కొదినదరోజుల సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని అన్నారు. నూరుశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని చెప్పారు. పరీక్షల పట్ల తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని, హెల్ప్‌లైన్ నంబర్లు మాధవరావు (8919279238), టీజేఎస్ ప్రసాధ్ క్లర్క్ (9701842666), కే.నవీన్ క్లర్క్ (9705547915) నంబర్లకు సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈవో వెంకటేశ్వరచారీ, డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఎల్‌పీవో రాజకుమార్, డీఎంహెచ్‌వో శిరీష, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ విజయబాబు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వంసిద్ధం

- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు పరీక్షలు
- జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- మొదటి సంవత్సరం 10,200 మంది, ద్వితీయ సంవత్సరం 9277 మంది విద్యార్థులు
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్ ప్రియాంక ఆల

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ విద్యా , రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 28 నుంచి వచ్చేనెల 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. మొదటి సంవత్సరం 10,200మంది, ద్వితీయ సంవత్సరంలో 9277 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని, 16 పోలీస్ స్టేషన్లలో ప్రశ్నాపత్రాలు భద్రపర్చనున్నట్లు చెప్పారు. 36 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 36 మంది శాఖాపరమైన అధికారులు, 13 మంది అదనపు పర్యవేక్షకులు విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్ నియమిస్తున్నట్లు చెప్పారు. 550 మంది ఇన్విజిలేటర్లకు విధులు కేటాయించినట్లు చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బందికి డ్యూటీ జారీ చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, సమీపంలోని జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై చెక్‌లిస్టు తయారు చేయాలని, అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, ప్రాతమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సురక్షిత చల్లటి మంచినీరు సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బసునసలను ఏర్పాటు చేయాలన్నారు. ఇతర డిపోల నుంచి బస్సులు నడిపేందుకు ఆయా డిపో మేనేజర్లు లేఖలు రాయాలని చెప్పారు. విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాసేందుకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సంఘటనలకు తావు ఇవ్వొద్దని, పరీక్షలకు కొదినదరోజుల సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని అన్నారు. నూరుశాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశామని, జూనియర్ అసిస్టెంట్‌లు బిక్షం (9704661714), శివకుమార్ (9846913069) నంబర్లకు సంప్రదించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి సులోచనారాణి, డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఆఎల్‌పీవో రాజీవ్‌కుమార్, డీఎంహెచ్‌వో శిరీష, డీఈవో వెంకటేశ్వర చారీ, విద్యుత్ అధికారులు వెంకటరత్నం, ప్రభాకర్‌రావు, అడిషనల్ ఎస్పీ విజయబాబు, మున్సిపల్ కమిషనర్‌లు శేషాంజన్ స్వామి, మురళి పాల్గొన్నారు.



# పసికందుల పాలిట యమకింకరులు

(మొదటి పేజీ తరువాయి..)

రోజురోజుకు గ్రామీణ వైద్యుల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. గ్రామీణ వైద్యుల శృతిమించిన వైద్య చికిత్సలపై పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చినా వీరు మాం౦డం లేదు. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడే నామ మాత్రపు దాడులు నిర్వహిం చి ఆపై వారిని మందలించి వదిలేస్తున్నారు వైద్యశాఖ అధికారులు. దీంతో అదే అదునుగా భావించిన కొందరు గ్రామీణ వైద్యులు ఇది శరమామూలే కదా. మనల్ని ఆపేది ఎవరూ .. ఏజెనీన ప్రజానీకానికి తామే దిక్కు అనుకున్నారో ఏమో తాము చేసిందే వైద్యం. లేదంటే లేదు... అన్న చందంగా తయారైంది వీరి వ్యవహార శైలి. గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్సలే చేయాలని నిబంధనలు ఉన్నా .. అదేమి పట్టించుకోని వీరు ప్రాణాంతక వైద్యులైన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చిన్నపాటి శస్త్ర చికిత్సలు సైతం చేస్తూ వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలు హరిస్తున్నారు. ఇటీవల మండలంలో విషజ్వరాలు ప్రబలిన సమయంలో వీరి వైద్యంతో రోగం మరింత ముదిరి పట్టణాలకు రోగులు తరలిన సందర్భాలు ఉన్నాయి.

### -గర్భస్త శిశువును చిధిమేస్తున్నారు

ప్రభుత్వ వైద్యశాఖ నిబంధనల ప్రకారం గర్భస్త శిశువును చంపడం నేరం. ఇటువంటి సంఘటనకు ఏ ఒక్క వైద్యుడు పాల్పడినా తీవ్రనేరంగా పరిగణింపబడుతుంది. ప్రతి వైద్యశాలలో ఇటువంటి సూచిక బోర్డులు తప్పనిసరిగా ఉంటుంది. ఇది ప్రభుత్వ నిబంధన. తల్లి కడుపులో మగబిడ్డ, ఆడ బిడ్డ అనే విషయం కూడా తల్లికి కానీ, తండ్రికి కానీ చెప్పినా చట్టరీత్య నేరం పరీక్ష నిర్వహించిన డాక్టర్ కూడా తల్లిదండ్రులకు చెప్పని పరిస్థితి ఉంది. ప్రభుత్వ నిబంధనలు అటువంటివి. కానీ ఎటువంటి నిబంధనలు పట్టని గ్రామీణ వైద్యులు తమదగ్గరకు వచ్చే వారికి గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్స్ చేస్తున్నారు. అబార్షన్ చేసే సమయంలో తీవ్రగర్భస్రావం అయితే ఆ తల్లికి ప్రాణాలకు ముప్పు. ఇటువంటివేమి పట్టని కొందరు ఆర్ఎంపీ ఇటువంటి అఘాయిత్యానికి వరిపెడుతున్నారు. ఇలాంటి సంఘటనల్లో విఫలం అయినా గుట్టుచప్పుడు కాకుండా సర్దుమణిగిస్తున్నారని వినికిడి.

### -జోరుగా అబార్షన్స్

గ్రామీణ ప్రాంత ప్రజలు అమాయకత్వాన్ని, అవకాశాన్ని ఆసరాగా తీసుకున్న కొందరూ ఆర్ఎంపీలు పెద్ద ఎత్తున అబార్షన్స్ చేస్తున్నట్లు తెలిసింది. అబార్షన్స్ వినియోగించే కిట్లు ఇటీవల మండలంలోని మెడికల్ షాపుల్లో ఎక్కువగా అమ్ముడైనట్లు డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ విచారణలో తెలిసినట్లు సమాచారం. పట్టణ ప్రాంతాల్లోని హోల్‌సెల్‌షాపుల ద్వారా వీరు గుట్టుచప్పుడు కాకుండా తెప్పించి గ్రామీణ వైద్యులకు విక్రయిస్తున్నారు. మండలంలో కనీసం ఎంబీబీఎస్ డాక్టర్ కూడా లేదు. ప్రిస్క్రిప్షన్ రాసే అర్హత ఏ ఒక్క గ్రామీణ వైద్యుడికి లేదు. అయినా ఇంతపెద్ద ఎత్తున అబార్షన్ కిట్లు ఎలా అమ్ముడు పోయాయి అన్న సందేహం డ్రగ్గ్ కంట్రోల్ అధికారులే వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మెడికల్ దందాలో పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకుంటుంది.

### -డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీల్లో బట్టబయలు

మండలంలో మెడికల్ దందా జోరుగా సాగుతుంది. ఒక చర్ల మండలంలో మెడికల్ షాపుల్లో సుమారు ఏడాది కాలంలో అబార్షన్ కిట్లు 100కు పైగా అమ్మకాలు సాగినట్లు డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీల్లో బట్టబయలు అయినట్లు తెలిసింది.

### -నాలుగు షాపులను సీజ్ చేశాం

### డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ సంపత్‌కుమార్

నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపునిర్వహిస్తున్న నాలుగు షాపులను సీజ్ చేసినట్లు డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ సంపత్‌కుమార్ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. వీరు నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయించారని, నోటీసులు జారీ చేశామని, కానీ వారం రోజులు గడిచినా వారి నుండి ఎటువంటి స్పష్టమైన సమాచారం రాకపోవడంతో నాలుగు షాపులను సీజ్ చేశామని, ఇందులో రెండు షాపులు వారం పాటు, మరో రెండు షాపులు మూడు రోజుల పాటు సీజ్ చేశామని అన్నారు. కొన్ని షాపుల్లో అబార్షన్ కిట్లు కూడా అమ్మారని, అందుకు సరైన ఆధారాలు (ప్రిస్క్రిప్షన్స్) చూపించలేదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిత్యం తనిఖీలు చేస్తున్నారని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు చేయండి

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్యనియామకాలు
- కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి
- థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి
- ఈ నెల 26న కొత్తగూడెంలో సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం
- సింగరేణి సీఎండీ బలరాంకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశాలు
- సింగరేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి సమీక్ష

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్‌లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్‌మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను ఆదేశించారు. సింగరేణిలో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ ఇతర అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరిగేలా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళాలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాదబీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికభద్రత కల్పించిన వారమవుతామని అన్నారు. ఇప్పటి వరకు కోలిండియాలో ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకులతోను ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎండీ బలరాం ఉపముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్‌లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమిపూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు.

## అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతున్న శ్రీనివాస శబరి వైన్స్




సీజ్ చేసిన అధికారులు

**వైరా, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీలోని మద్యం దుకాణాల్లో స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్‌శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మధిర రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా గల శ్రీనివాస శబరి వైన్స్‌లో కస్టమర్లకు మద్యాన్ని ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు విక్రయిస్తుండటంతో ఎక్సైజ్ అధికారులు పట్టుకునానరు. దీనిపై ఎక్సైజ్ ఉన్నతాధికారులకు తెలియజేయడంతో షాపు లైసెన్స్ సస్పెన్షన్ విధించి షాపును సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వైరా ఎక్సైజ్ సిఐ మమత, ఎస్సై రతన్ ప్రసాద్‌రెడ్డి, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ మమత మాట్లాడుతూ మద్యం షాపుల్లో మద్యం ధరలను ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ అమ్మితే షాపులు లైసెన్స్ రద్దు చేసి నిర్వాహకులపై కేసు నమోదఉ చేస్తామని హెచ్చరించారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామం వద్ద అనుమతిలేని ఇసుక ర్యాంపు నుండి అక్రమంగా తరలిస్తున్న 7ట్రాక్టరను ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా అయ్యవారిగూడెం స్కూల్‌లో డంపు చేసి లారీలకు రాత్రి వేళల్లో ఎటువంటి అనుమతి లేకుండా అక్రమ సంపాధనకు అలావాటు పడ్డ కొందరు అదే అదునుగా కొనసాగిస్తుండగా మంగళవారం రాత్రి అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోసు రామారావు ఆధ్వర్యంలో అక్రమ ఇసుక తరలింపులు జేసీబీ ట్రాక్టర్ల సాయంతో జరుగుతుండడంతో స్దానిక ఎస్సై వెంకటేష్ ముందస్తు సమాచారం మేరకు అయ్యవారిగూడెం చేరుకొని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించి సీజ్ చేశారు. పంచనామ నార్వహించి కోర్టుకు పంపనున్నట్లు ఆయన తెలిపారు.



ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి దగ్గరుండి అక్రమ రవాణా జరపడం ప్రతినిత్యం జరుగుతూనే ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.

## బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ వేడుకలు



**బోనకల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ పున్నం చందర్ హాజరయ్యారు. విద్యార్థులనుద్ధేశించి ప్రసంగిస్తూ లక్ష్యాలను సాధించడంలో ముందు ఉండాలని ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకఉ మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ప్రిన్సిపాల్ నళిని శ్రీ కళాశాల గత విద్యాసంవత్సరంలో సాధించిన ఫలితాలను విద్యార్థులకు వెల్లడించారు. ఇదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలిఆతలు సాధించాలని ఆమె సూచించారు. చొప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన దాతలు సహకారంతో ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్‌ఇసి గ్రూపుల నుంచి మొదటి స్థానంలో నిలిచిన నలులురు విద్యార్థులు మార్చి 2023లో జరిగిన ఇంటర్ రెండో సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి వి.నిఖిల్‌కు చొప్పకట్లపాలెం గ్రామం నుంచి కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున బహుకరించారు. అదేవిధంగా కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు వి.నిఖిల్‌కు రూ.5వేల రూపాయలు, ఫ్రీఫైనల్‌లో వివిధ గ్రూపుల నుంచి మొదటి స్థానంలో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 రూపాయలు బహుకరించారు. కళాశాల బోటనీ అధ్యాపకులు రామకృష్ణ బైపిసి విభాగంలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు నీట్ మెటీరియల్ బహుకరించారు. దాతలందరికి ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కూడా బహుమతులు అందజేశారు. కళాశాల విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు మజ్జిగ పంపిణీ

**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

అయ్యప్ప ట్రస్ట్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన గణపారపు లక్ష్మీనారాయణ వారి సతీమణి రమాదేవి, కుమారులు అక్షిత్, మోక్షిత్‌లు కామేపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ వద్ద క్రీడాకారులకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ సేవా సమితి సభ్యులు, మంద్రు పుల్లయ్య గురుస్వామి, గ్రామస్తులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను పట్టుకున్న ఎస్సై



**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

బుధవారం తెల్లవారుజామున అక్రమంగా తరలివెళుతున్న మూడు ఇసుక లారీలను తల్లాడ ఎస్సై బి. కొండలరావు సిబ్బందితో కలిసి పట్టుకుని, స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రా నుంచి పినపాక వైపు లారీలలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న సమాచారం అందడంతో ఎస్సై హుటాహుటీన వెళ్ళి లారీలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.


## కామేపల్లి మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా జి.నెహ్రూ

ప్రధాన కార్యదర్శిగా పెంద్ర అనిల్‌కుమార్

నూతన కమిటీని అభినందించిన ఎంపీడీవో రవీందర్

**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో కమిటీ అధ్యక్షులుగా గుగులోతు నెహ్రూ, జనరల్ సెక్రటరీగా పెంద్ర అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బానోతు రవికుమార్, మహిళ అధ్యక్షురాలిగా అనురాధ, కోశాధికారిగా మోహన్‌లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటికి ఎంపీడీవో జి.రవీందర్, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్‌కు చెందిన సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## ప్రేమపేరుతో మోసం

**చంద్రుగొండ, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**

ప్రేమపేరుతో యువతిని మోసం చేసిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాచినేని రవి బుధవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని వెంకట్యాతండాకు చెందిన ఓ యువతిని జర్పులతండాకు చెందిన యువకుడు కొన్నేళ్లుగా ప్రేమ పేరుతో లోబర్చుకున్నాడు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో తనను వివాహం చేసుకోవాలని యువతి అతడిపై ఒత్తిడి తేసాగింది. అయితే పెళ్లికి యువకుడు నిరాకరించడంతో యువతి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాను ఢీ...

డ్రైవర్‌కి తీవ్ర గాయాలు




**ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మీనవోలు సమీపంలో బుధవారం విజయవాడ నుండి తిరువూరు వెలుతున్న ఆర్టీసీ బస్సు విజయవాడ వైపు వెలుతున్న డీసీఎం వ్యాను ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో బస్సు డ్రైవర్‌కి కాలు విరిగి తీవ్ర గాయాలైయ్యాయి. బస్సులోని కొందరి ప్రయాణీకులకు స్వల్ప గాయాలైయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్దలానికి చేరుకున్న ఎస్సై పి వెంకటేష్ క్షతగాత్రులను వైద్య చికిత్సకు తరలించారు. బస్ కండక్టర్ విజయదుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 23న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి పంచమ వార్షికోత్సవం

**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని సుధాపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ నారాయణ సమేత శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ పంచమ వార్షికోత్సవం 23త తేది శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. శుక్రవారం ఉదయం 5. గంటల నుండి మంగళ తోరణ, బంధన, సుప్రభాత సేవ, 6 .గంటల నుండి అమ్మవారి మూల విరాత్‌కు పంచామృత, సుగంధ ధ్రవ్యాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8. గంటలకు శ్రీ లక్ష్మీ, కుబేర మరియు మహా సుదర్శన హోమం, అలాగే 10 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చనలు, 11 గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారికి అమ్మవారికి కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమహోత్తర కార్యక్రమంలో భక్తుల సంఖ్యలో పాల్గొని తీర్థ, ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. మధ్యాహ్నం 12. గంటలకు అన్నసమారాధనలో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**జూలూరుపాడు, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నర్సాపురం గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాల య్యాయి. వాగొడ్డుతండాకు చెందిన మోహన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై నర్సాపురం నుంచి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో గాయాల య్యాయి. చికిత్స కోసం 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు.




# ఘనంగా సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటిడిఏ పీవో, ఎమ్మెల్యే,ఆర్డీవో,సీఐ**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం మండల కేంద్రం నందు బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని బీ.హరిశ్చంద్రనాయక్ అధ్యక్షతన భద్రాచలం ఐటిడిఏ గిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్, ఆర్డీవో ఎం.మంగీలాల్, భద్రాచలం టౌన్ సీఐ రాయల వెంకటేశ్వర్లు హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. గిరిజనులకు ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని, గిరిజనులు అధికారికంగా ఈ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ .. గిరిజనులకు ఎల్లప్పుడు ఐటిడిఏ నుండి సహాయ సహకారాలు ఉంటాయని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు, గిరిజనులకు ఎల్లప్పుడు తోడు ఉంటానని అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ అడుగు జాడల్లో నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించి సాదువులు నిర్వహించిన భోగ్ బండారో కార్యక్రమంలో అధికారులు సేవాలాల్ మహారాజ్‌ను భక్తిశ్రద్ధలతో ధ్యానిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటూ, సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించిన ప్రభుత్వానికి సేవాలాల్ అధ్యక్షుడు బీ.హరిచందర్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం శిశు మందిర్ విద్యార్థులు, బీఈడీ కళాశాల విద్యార్థులు బంజారాల సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏపీవో డేవిడ్‌రాజ్, తహసిల్దార్ నాగేశ్వరరావు, ఏటిడివో నరసింహారావు, ఆర్ఐ వికులాల్‌నాయక్, బంజారా సంఘ నాయకులు బీ.కృష్ణనాయక్, బీ.బన్సులాల్, బీ.వీరునాయక్, బీ.సైదులు నాయక్, జీ.భావసింగ్ నాయక్, బీ.తారచందు, భూక్యా సాయికౌశిక్, తూర్పాక సర్పంచ్ బీ.చందునాయక్, పూజారి బీ.నాగేశ్వరరావు, బిచ్చునాయక్, జీ.జూమ్‌లాల్, బీ.శిల్పగిరిజనులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్‌బాబులు మాట్లాడుతూ .. అమృతం కంటే తీయనైనది అందమైన మన మాతృభాష అని, అమ్మ రూపమే .. భాష – అమృత జలపాతమే నా మాతృభాష, అమ్మ భాషను బ్రతికిద్దాం, మాతృభాషను పరిరక్షిద్దాం మాతృభాష గౌరవాన్ని వైభవంగా చూద్దాం అని ప్రసిగించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వ్యాసరచన పోటీలు, పద్యపఠన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జూనియర్ కళాశాల సీనియర్ లెక్చరర్ ఎండీ బషీర్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రధానాచార్యులు డా.జాన్‌మిల్టన్, ఉపప్రధానాచార్యులు డా.నరేందర్‌రెడ్డి, అకాడమిక్ కో.ఆర్డినేటర్ డా.వీరన్న, శ్యాంప్రసాద్, కామేశ్వరరావు, తెలుగు శాఖ అధ్యక్షుడు డా.నండూరి రాంబాబు, జాయ్‌కిరణ్, వెంకటరమణ, వీరన్న, నవీన, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు కొందరు కోయ, లంబాడీ, ఉర్దూ, బీహారీ, హిందీ వారి మాతృభాషలో కవితలు చదివి సాంప్రదాయ నృత్యాలు చేసి ఆద్యంతం అలరించారు.

## ఈ నెల 24న జరిగే ఐఏఎల్ సెమినార్‌ను లాయర్లు విజయవంతం చేయండి

*భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:*

ఇండియన్ అసోసియేషన్ లాయర్‌లు (ఐఏఎల్) ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన ఖమ్మంలోని గట్టయ్య సెంటర్‌లో నిర్వహిస్తున్న 9వ కాన్ఫరెన్స్ అండ్ సెమినార్‌కు సంబంధించిన పోస్టర్‌ను భద్రాచలం జేఎఫ్‌సీఎం మెజిస్ట్రేట్ ఆవిష్కరించారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథులుగా రిటైర్ట్ హై కోర్టు న్యాయమూర్తి బీ.చంద్రకుమార్, గౌరవ అతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ కొత్తగూడెం పాటిల్ వసంత్ పాల్గొననున్నారని నిర్వహకులు తెలియజేశారు. కావున అధిక సంఖ్యలో లాయర్లు ఈ సెమినార్‌లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తరిణి, సంధ్య, పేరాల వెంకటేశ్వర్లు, అవులూరి సత్యనారాయణ, గౌతమ్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు

**-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పోలీసు స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులపై స్పెషలన డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 30 మంది వాహనదారులకు బుధవారం స్థానిక భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ .. తాగి వాహనాలు తీసేటప్పుడు వాహనదారులు వారి యొక్క కుటుంబసభ్యులు గురించి ఒక్కసారి ఆలోచించాలని, ఏదైనా ప్రమాదం జరిగి ఇబ్బంది పడే కంటే ఎవరూ తాగి వాహనాలు నడిపిప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆయన కౌన్సిలింగ్ ద్వారా వాహనదారులకు తెలిపారు. మళ్ళీ ఇదే విధంగా తాగి వాహనాలు నడిపి దొరికినట్లు అయితే వారి యొక్క లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణంలోని వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఇక నుండి ప్రతి రోజు భద్రాచలం పట్టణంలో ఏదో ఒక ప్రదేశంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి నిత్యాన్నదాన పథకానికి హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ వాస్తవ్యులు కొనిదెల శ్రీరామశర్మ రూ.1,00,116ల విరాళాన్ని అందజేశారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబు, ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఆదివాసీల హితమే పోలీసు లక్ష్యం

**-ఏఎస్పీ పరితోష్ పంకజ్**

*చర్ల, ప్రభాతవార్త :*



ఆదివాసీల హితం కోసమే పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని వారికి అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని ఏఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. బుధవారం మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గిరిజన గ్రామమైన కిష్టారంపాడును సందర్శించిన ఆయన గ్రామస్తులకు అవసరమైన దుప్పట్లు, నిత్యావసర వస్తువులు వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రాజువర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు శాఖ అన్ని వేళలా ఆదివాసీలకు అండగా ఉంటుందని, ఆదివాసీ గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. ఆదివాసీలను సంఘవిద్రోహక శక్తులైన మావోయిస్టులు వారి స్వప్రయోజనాల కోసం వాడుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సంఘ విద్రోహశక్తులకు ఎవరూ సహకరించవద్దని సూచించారు. మావోయిస్టులకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎవరైనా సహకరించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టీవీఆర్, సూరి నర్సిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# త్వరలో ఎస్సీ వర్గీకరణ...!!

## మాదిగల ఆకాంక్ష నెరవేరబోతుంది...

## మోడీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటాడు...

## వచ్చే ఎన్నికలలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.....

## మందకృష్ణ మాదిగ పిలుపు

**ఖమ్మం,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

త్వరలోనే ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరబోతుందని, సుదీర్ఘ ఉద్యమ పోరాట ఫలితం దగ్గరలోనే ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ బుధవారం పేర్కొన్నారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.... మాదిగల ఆకాంక్ష ఫలించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, సుప్రీంకోర్టు తీర్పు రిజర్వు చేసిందని, మాదిగ బిడ్డలకు న్యాయం జరిగేలా ఈ తీర్పు ఉండబోతుందని అన్నారు. ప్రదానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన హామీ కచ్చితంగా అమలు జరుగుతుందన్న నమ్మకం దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ఆయన హామీ ఇచ్చారంటే కచ్చితంగా అమలు జరుగుతుందన్న నమ్మకం ఉందని, అందులో భాగంగానే మహిళా రిజర్వేషన్ బిల్లు, కాశ్మీర్ సమస్య, అయోధ్య రామ మందిరం నిర్మాణం, ఇలా ప్రతి సమస్య కూడా పరిష్కారం లభించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసేందుకు అన్ని రాష్ట్రాల నుంచి అభిప్రాయాలు సేకరించటం జరిగిందని, వారి అభిప్రాయాల మేరకు చీఫ్ జస్టిస్ తీర్పు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కార్యకర్త కూడా మొక్కవోని దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ శ్రేణులు ఎన్నికలలో దూకుడుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి, పార్లమెంట్, నియోజకవర్గ స్థాయి నేతలు, ఉద్యోగ, ఉపాద్యాయ, విద్యార్థి వివిధ అనుబంద సంఘాల నేతలు పాల్గొన్నారు.





# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## సిఆర్‌పిఎఫ్(141) బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్

**చర్ల, ప్రభాతవార్త:**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అదేవిధంగా దేశ భద్రత కోసం పాటుపడాలని సిఆర్‌పిఎఫ్(141) బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ అన్నారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం హాస్టల్ క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజువర్మ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సిఆర్‌పిఎఫ్‌లో సిఎపి(సివిక్ యాక్షన్ ప్రోగ్రాం) దేశ భద్రత ప్రకృతి వైపరిత్యాలు సమాజంలో పరస్పర సహకారం మారుమూల ప్రాంతాల అభివృద్ధి క్రీడా సౌకర్యాలు కల్పించడం కోసం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా (ఎల్ డ్యూ ఈ) మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. అందులో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించామని అన్నారు. చిన్నారుల్లో మంచి క్రీడా నైపుణ్యం దాగి ఉందని, వారికి మరింత శిక్షణ ఇస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అన్నారు. రన్నింగ్, జావెలిన్ త్రో, షాట్ పుట్, లాంగ్ జంప్, అథ్లెటిక్స్ పోటీల్లో జూనియర్ కళాశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కెజిబివి సత్యనారయణపురం ఉంజుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల(బాలికలు) పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కమాండెంట్ రితేష్ ఠాకూర్ షీల్డ్‌ను, ప్రశంసా పత్రాలను విద్ద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ సెకండ్ ఇన్‌డెంట్ కమాండెంట్ ప్రీతా, సిసిఐ రాజువర్మ, ఎస్ఐలు టివిఆర్ సూరి నర్సిరెడ్డి, రాహుల్, విజ్ఞాన్, ప్రినిపాల్ వర్మరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.







# రాష్ట్ర స్థాయిలో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం

**సారపాక ప్రభాతవార్త:**

స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు ఎస్‌కె.అఫిసా, పీవీఎస్ ఉజ్జయినీ, టి.భవ్యశ్రీ, బి.హర్షిత, వీ.సాయి సంతోషి, బి.భవ్యశ్రీ, ఎం.సాత్విక, బి.సాయినాథ్ మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి సారపాక కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలిచి బ్రిలియంట్ విద్యార్థులు సాధించిన ఘన చరిత్రని నువ్వా నేనా అంటూ ఒకరితో ఒకరు పోటీ పడుతూ రాకెట్ స్పీడ్‌తో ముందుకు దూస్కెళ్తున్న బ్రిలియంట్ విద్యార్థులు కార్పొరేట్‌కి ధీటుగా మారుమూల సామాన్య విద్యార్థులు అయినా తమ ప్రతిభని రాష్ట్ర స్థాయిలో కనబరిచి అందరి మన్ననలను పొందారు. దాదాపు 20 వేల మందికిపైగా ఈ పోటీలో పాల్గొనగా బ్రిలియంట్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం, ఐదవ స్థానం, నాలుగవ స్థానాలను కైవసం చేసుకుని బ్రిలియంట్ కీర్తి పతాకాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రముఖ విద్యాసంస్థల సరసన నిలిచి హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం మాకెందో ఆనందంగా ఉందని అన్నారు. బ్రిలియంట్ ది లీడర్ అంటూ మరొకసారి చాటి చెప్పారు. ఇంతటి ఘన విజయాలను సాధించిన విద్యార్థులకు ఇవే మా అభినందన మందార మాలలు అంటూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్‌ఆర్ ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు ఘనంగా మేల తాళాలతో బాణాసంచా, పుష్పాలతో సారపాక సెంటర్ నుండి స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. అనంతరం బిఎన్‌ఆర్ మాట్లాడుతూ.. నేటీ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఇటువంటి పోటీ పరీక్షలు వారిలో నైపుణ్యాలను గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. బ్రిలియంట్ విద్యాసంస్థల నుండి విద్యార్థులు ఇలాంటి కాంపిటీషన్స్‌లో రాష్ట్ర స్థాయిలో నిలవడం మాకెంతో గర్వంగా ఉందని, ముమ్ముందు కూడా ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొని తమ పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు కనుకవ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.






# ఎంపిడిఓను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**బోనకల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

బోనకల్ ఎంపిడిఓ లకావత్ రాజును బిఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జున్ మాట్లాడుతూ బోనకల్ మండలాభివృద్ధిలో పరిషత్ కార్యాలయానికి బిఆర్ఎస్ తరుపున పూర్తి సహకారం అందిస్తామని, గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి మండలాభివృద్ధి అధికారిగా సహకరించాలని ఎంపిడిఓని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోతు కొండ, పార్టీ మండల కార్యదర్శి పిఎ నాగేశ్వరరావు, నాయకులు వేమూరి ప్రసాద్, ఇటుకల శ్రీను, పాపినేని కృష్ణ, సాదినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం



**చింతకాని, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాషా తెలుగు గొప్పతనాన్ని. మాతృభాష నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాన్ని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ వివరించారు. స్థానిక బాష వారి గుర్తింపులో ముఖ్యమైన భాగమని, ఇది తెలుగు భాష కావడం మనకు గర్వకారమణమన్నారు. మాతృభాషను బాగా నేర్చుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ స్వంత గుర్తింపును పొందవచ్చన్నారు. ఇది ప్రపంచంలోని విభిన్న సంస్కృతుల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగిస్తుందన్నారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కఠిన పదాల డిక్టేషన్, మంచి దస్తూరి, చిత్రలేఖనం,మాతృభాషా అవశ్యకత అనే అంశంపై వ్యాసరచన, పద్యాలు రాగభావ యుక్తంగా ఆలపించడం, తెలుగు వారందరం తెలుగులోనే మాట్లాడుదాం, కథ చెప్పడం, అనే అంశాలపై ప్రతిభ పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, తెలుగు ఉపాధ్యాయురాలు బోర్ల రేణుక, ఉపాధ్యాయులు గోపి, వినీల, కిరణ్, పార్వతి, బీమల్ , శ్రీనివాస్, సుజాత, రాధ, త్రివేణి, రాశి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి వితరణ

## -మీకోసం మీమున్నాం కమిటీ

**చర్ల ప్రభాతవార్త:** మండలంలోని మొగల్లపల్లి గ్రామానికి చెందిన మచ్చా నర్సింహారావు(43) గత కొంతకాలంగా కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో కుటుంబ యజమానికి ఇలా జరగడంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణణాతితం భార్య ఇద్దరి పిల్లల పోషణ కష్టంగా మారింది. దీంతో విషయాన్ని మీకోసం మీమున్నాం కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. కమిటీ సభ్యులు చైర్మన్ నీలి ప్రకాష్ వాట్సప్ గ్రూప్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. దీంతో స్పందించిన కోందరు దాతలు రూ.10వేల నగదు విరాళంగా వచ్చింది. రైతు, గ్రామ పెద్దలు కొత్తపల్లి రామాంజనేయులు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్, అక్కినేని నెహ్రూ, కవ్వాల రాము, దొడ్డ ప్రభుదాస్, దొడ్డి రామ్మోహన్ పాల్గొన్నారు.

## బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో మెడికల్ క్యాంపు



**చంద్రుగొండ, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
మండలంలోని చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో డాక్టర్ వెంకట్‌ప్రకాష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలు, గర్భిణీలను వైద్య పరీక్షలు చేయడం జరిగింది. చిన్న పిల్లలు, గర్భిణీలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూజ, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెచ్‌వీ పద్మ, ఏఎన్ఎం సుజాత, అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు రాజేశ్వరి, నాగమణి, విజయకుమారి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరుచేసిన పనులు పూర్తి చేయాలి



**చంద్రుగొండ, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన పనులను పూర్తి చేయాలని జెడ్పీటీసీ కంనకండ్ల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన చంద్రుగొండలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో మంజూరు చేసిన నిధులను వెచ్చించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పంచాయతీ తీర్మానాలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. గతంలో చేసిన తీర్మానాలను కొంతమంది కాంగ్రెస్ నాయకులు తమకు అనుకూలంగా మలుచుకోవడం సరికాదన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం కాంగ్రెస్ నాయకులకు సరికాదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, లంకా విజయలక్ష్మీ, నల్లమోతు వెంకటనారాయణ, ఉన్నం నాగరాజు, మల్లేష్, సీహెచ్ రామరాజు పాల్గొన్నారు.

## మానవాళికి దిక్సూచిగా నిలిచిన కమ్యూనిస్టు మేనిఫెస్టో




**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
మానవాళికి దిక్సూచిగా కమ్యూనిస్టు మేనిఫెస్టో నిలిచిందని, దానిని ప్రతీ ఒక్కరూ అధ్యయనం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ అన్నారు. 176వ రెడ్‌బుక్‌డే సందర్భంగా కొత్తగూడెం టౌన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ భూక్యా రమేష్ అధ్యక్షతన కమ్యూనిస్టు ప్రణాళిక, సమకాలిన పరిస్థితులపై స్టడీ సర్కిల్‌ను నిర్వహించారు. కమ్యూనిస్టు ప్రణాళిక దాని ప్రాధాన్యత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, డి.వీరన్న, నందిపాటి రమేష్, ఎలగిండ రఘు, కొత్తపల్లి రమేష్‌బాబు, లింగయ్య, గడల నరసింహారావు, నాజర్, నాగకృష్ణ పాల్గొన్నారు.

## నూతన డీసీవోను సన్మానించిన మండె వీరహన్మంతరావు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
నూతనంగా జిల్లాకు వచ్చిన డీసీవో సయ్యద్ ఖుర్షీద్‌ను కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ సుబ్బారావు, సహకారశాఖ కార్యాలయం సిబ్బంది, కొత్తగూడెం సంఘ సెక్రటరీ పండ్ల సారయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కి స్వాగత అభినందనలు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి మున్సిపల్ సిబ్బందితో స్వాగతం పలికారు. అవిశ్వాసంలో నెగ్గి మొదటిసారి కార్యాలయానికి వచ్చిన కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, సిబ్బంది ఆమెకు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో కొనసాగుతున్న మాఘమాస పూజలు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో మాఘమాసం 2024ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి వచ్చేనెల 12వ తేదీ వరకు నెలరోజుల పాటు శ్రీ ఛాయా ఉషాపద్మినీ సమేత సవిత్ర సూర్యనారాయణ స్వామి వారికి ప్రీతిగా ప్రతీ రోజు సూర్యనమస్కారం కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ పూజల్లో ఆలయ ఈవో సులోచన, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన డీఆర్‌డీవో

**జూలూరుపాడు, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
మండలంలోని మాచినేనిపేట తండా పంచాయతీ, జూలూరుపాడు పంచాయతీలోని నర్సరీలను డీఆర్‌డీవో పీడీ విద్యాచందన ఆకస్మికంగా సందర్శించారు. పంచాయతీలో ఉపాధిహామీ ఉద్యోగులను నర్సరీలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో మొక్కల పెంపకంపై తగు సూచనలు చేశారు.






## చైర్‌పర్సన్ దంపతులను సన్మానించిన కౌన్సిలర్లు





**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం మున్సిపాలిటీ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవిశ్వాసంలో నెగ్గి మొదటిసారి మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ చాంబర్‌లో కౌన్సిలర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ చేసి గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... న్యాయం వైపు కౌన్సిలర్లు నిలబడ్డారని, దాని పలితంగానే అవిశ్వాసంలో నెగ్గి మరల చైర్‌పర్సన్‌గా కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు. ప్రతీ కౌన్సిలర్‌కి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం





**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**
మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటిచెప్తూ కవుల వేషధారణలు, ఫ్యాన్సీ డ్రెస్‌లు, ఆటలు, పాటలతో విద్యార్థులు అలరించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీం, జిల్లా అద్యక్షుడు లోగాని శ్రీనివాస్, టీచర్లు శౌరి ఇన్నయ్య, షాజియా తబ్సుమ్, భవిత టీచర్ జానకీ తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటికకు దారిఏర్పాటుపై సర్వే



చంద్రుగొండ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: మండల కేంద్రమైన చంద్రుగొండలోని అంబేద్కర్‌నగర్‌లో శ్మశాన వాటికకు దారి ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులు బుధవారం సర్వే చేశారు. శ్మశానవాటికకు దారిలేకపోవడంతో వర్షాకాలంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిసునతన్న ప్రజావాణిలో కాలనీకి చెందిన యువకులు ఇటీవల ఫిర్యాదు చేశారు. సీఎం పేషీ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. ఇరువైపులా ఉన్న భూముల యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్ఐ అక్బర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు ధర్మరాజు, యాకూబ్‌బీ పాల్గొన్నారు.

## ప్రారంభమైన సమ్మక్కసారలమ్మ జాతర సంబురాలు



చుంచుపల్లి, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: మండలంలోని గౌతంపూర్ పంచాయతీ ఎర్రగడ్డ అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం నుంచి ప్రారంభమైంది. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు వేడుకలను నిర్వహిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు తండోప తండాలుగా తరలివస్తున్నారు. పలు గ్రామాల నుంచి ప్రజలు తరలి రావడంతో వారికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌కుమార్, బాలాజీ పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం

పినపాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పని చేసినందుకు రాజ్యసభ సభ్యురాలిగా రేణుకా చౌదరికి, అనిల్ యాదవ్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. అదేవిధంగా పార్టీలో లబ్ది పొంది పార్టీ మారిన వారికి పదవులు ఇవ్వడం జరగదని తెలిపారు. రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికైన రేణుకా చౌదరికి, అనిల్ కుమార్ యాదవ్‌కి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# ఏబీకేఎంఎస్ నాయకులతో సమావేశమైన తాండ్ర వినోదరావు



కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: కొత్తగూడెంలోని ఏబీకేఎంఎస్ (బీఎంఎస్) కార్యాలయంలో సంఘ నాయకులతో వినోదరావు సమావేశమయ్యారు. సింగరేణిలో చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జెబీసీసీఐ సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ ట్రస్టు బోర్డు మెంబర్ మాధవనాయక్, జీవీ కృష్ణారెడినద, వెంకటరెడ్డి, సుందర్‌రావు, మోహన్‌రావు, నాగేశ్వరరావు, నరేంద్రబాబులు పాల్గొన్నారు.

## గోవిందాలలో మహిళ ఆత్మహత్యాయత్నం

కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: గిరిజన మహిళ ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం గోవిందాల గ్రామంలో బుధవా రం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది గిరిజన మహిళ ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కుటుంబీకులు 108 సిబ్బంది కొండ ప్రసాద్, చిరంజీవిలకు సమాచారం అందించడంతో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు ఆమెను తరలించారు.

## పునర్వసు నక్షత్రం సందర్భంగా ఘనంగా పర్ణశాల రామయ్య కళ్యాణం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మధుపర్కాలు, మహాసంకల్పం, మంగళాష్టకాలు, జీలకర్ర బెల్లం సమర్పణ, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, స్వామి వారికి, అమ్మవారికి తలంబ్రాలు, మంగళహారతి, తదుపరి స్వామి వారి యొక్క మధ్యాహ్న తిరువారాధన, మహా నివేదన భక్తులు స్వామి వారి దర్శనాలు విశేష ప్రసాదం భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకుడు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, పరిచారకుడు భరత్‌కుమార్ ఆచార్యులు, సిస్టం ఆపరేటర్ అనిల్‌కుమార్, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ వార్త

## రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రేణుకా చౌదరి



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రేణుకా చౌదరిని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ఎస్ఏ జలీల్ ఆధ్వర్యంలో శాలువ కప్పి సత్కరించారు. ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: పాల్వంచ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కే.విజయభాస్కర్‌రెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల పంచాయతీ అధికారి నారాయణ, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూదన్‌రావు, ఎంపీటీసీ భూక్యా శంకర్, బానోత్ బాలాజీ, గండు భరత్‌లు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా జక్కుల ఆశోక్


పినపాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎన్నుకున్నారు. ఎన్నికల్లో భాగంగా సంఘం అధ్యక్షుడిగా జక్కుల



ఆశోక్‌కుమార్ ఉపాధ్యక్షులుగా పగిళ్ల సాయికృష్ణ, జనరల్ సెక్రటరీగా ఓర్సు కృష్ణమూర్తి, ట్రెజరర్‌గా మల్లాడి ప్రశాంతిలను ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన సంఘం అధ్యక్షుడు ఆశోక్ కుమార్ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర రావు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడెం లీగల్, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ కాన్ఫరెన్స్ పోస్టర్‌ను బుధవారం బాధ్యులు ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈనెల 24న సెమినార్ జరుగుతుందని, ఈ సెమినార్‌కు చీఫ్ గెస్ట్‌గా చంద్రకుమార్ రిటైర్డ్ జస్టిస్ హైకోర్టు, గెస్ట్ ఆఫ్ హానర్‌గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పొట్ల మాధవరావు హాజరవుతారని, ఉదయభాస్కర్‌రావు అడ్వకేట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగం మాధవరావు, వీవీ సుధాకర్‌రావు, హరిప్రసాద్, దుండ్ర రమేష్, మనుబోతుల సత్యనారాయణ, కోటం రాజు, కిలారు పురుషోత్తం, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి..)



తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖిల్లా ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్ది పర్యాటకులను ఆహ్లాదపరిచే విధంగా తయారు చేసేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ డీపీఆర్‌ను వెంటనే తయారు చేసి అందజేయాలని ఆయన ఆర్కియాలనీ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయాల్లో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం ఖిల్లాను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలకు సంబంధించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌళిక సదుపాయాలు, ఖమ్మం ఖిల్లాలో రోప్‌వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్‌కోర్టు, మెట్ల రైలింగ్, లైటింగ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. గజిబోస్, సిట్టింగ్ బెంచీలు, విద్యుత్ సరఫరా కోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి అన్నారు. ఆర్కియాలజీ అండ్ మ్యూజియం శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజనీర్‌లు రామకృష్ణ, శ్రీధర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదు

- సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

- రామవరంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:** పదికాలాల పాటు అభివృద్ధి పనులు నిలిచిఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేది లేదని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం ఏరియా 7, 10 వార్డుల్లో కోటి రూపాయల డీఎంఎఫ్ నిధులతో నిర్మించనున్న ప్రధాన రహదారుల నిర్మాణం పనులకు బుధవారం కూనంనేని శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ... పట్టణ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాననయత క్రమంలో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ లాంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. పట్టణంలో జరుగుతున్న నిర్మాణ పనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నిర్మాణ పనులపై దృష్టి సారించి లోపాలుంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

శంకుస్థాపన కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, ఏఈ సాహితి, పదో వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ, ఏడో వార్డు కౌన్సిలర్ పులి గీత, 8, 11 వార్డుల కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, స్థానికులు మునిగడప వెంకటేశ్వర్లు, వంగా వెంకట్, రంగారావు, ఫమీం, ఖయ్యూం, గోపాల్, శ్రీనివ్, జోసెఫ్ పాల్గొన్నారు.

# వన దేవతల జాతరకు తరలి వచ్చిన భక్త జనం

-మణుగూరు తోగ్గూడెం మినీ మేడారం విచ్చేసిన భక్తులు

-వనం నుంచి జనంలోకి సారలమ్మ తల్లి

-నేడు గద్దెకు రానున్న సమ్మక్క తల్లి



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21ః** మండలంలోని తోగ్గూడెం గ్రామం వద్ద మినీ మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లి జాతరకు బుధవారం భక్త జనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీసమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భారీ సంఖ్యంలో భక్తులు తరలి వచ్చి నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలు చెల్లించుకున్నారు. వన దేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు పక్కనే ఉన్న రథంగుట్ట అడవీలో వంటలు చేసుకున్నారు. తొలి రోజు వనం నుంచి శ్రీ సారలమ్మ తల్లిని గద్దెకు తీసుకువచ్చారు. వన దేవత సారలమ్మ తల్లి గద్దెపై కొలువు తీరడంతో భక్తులు దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహిత సకిని రామచంద్రయ్య జాతరకు విచ్చేయడంతో ఆలయ కమిటీ నిర్వాహకులు తరలివ వచ్చి కొమ్ము నృత్యాలు, డప్పు, డోలు చప్పులతో అపూర్వ స్వాగతం పలికారు. కొమ్ము నృత్యాలతో కలిసి సకిని రామచంద్రయ్య డోలు కొట్టి నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు. ఈ నెల 22న శ్రీ సమ్మక్క తల్లి గద్దెకు రానున్నారు. అడవి తల్లులను దర్శించుకునేందకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుండటంతో ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారు.

మణుగూరు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. తరలి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సీఐ ఎస్. సతీష్‌కుమార్. ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి చెరువు పరిరక్షణకు చర్యలు: చైర్మెన్



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణ ప్రజలకు ప్రధాన నీటివనరైన ఇల్లెందులపాడు మంచినీటి చెరువు పరిరక్షణకు చర్యలు చేపట్టనున్నట్లు పురపాలక చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మంచినీటి చెరువును అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి చెరువు కలుషితం కాకుండా చెరువులో చెత్త చెదారం వేయకుండా, చేపల వేట జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మంచినీటి చెరువు చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఫెన్సింగ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు నాణ్యతను పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకుశ్‌షావళి, ఏఈ కుమార్‌స్వామి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**కల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** సంక్షేమ పథక రికార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి పెండింగ్ ఫైల్స్, ఎమ్మెల్సీ, ఎంపి ఎన్నికలకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని, పెండింగ్ వివరాలను తెలుసుకోవాలని, కులం, ఆదాయం ధృవీకరణ పత్రాలు లబ్దిదారులకు ఆలస్యం లేకుండా అందించాలని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారులకు అందించాలని, రేషన్ కార్డుల ఈకేవైసి ఈ నెల చివరికెల్లాపూర్తి చేయాలని గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆయన అధికారులను, సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఆర్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట

-మణుగూరు ఏరియా ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంలో జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21ః**



సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభించి మాట్లాడారు. సింగరేణీయులు ఓపెన్ జిమ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులను ఎంతగానో ఆహ్లాదపరుస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కులో కొత్తగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవడం సంతోషిస్తున్నాని అన్నారు. అత్యాధునీక సదుపాయాలతో సింగరేణి సంస్థ యాజమాన్యం రూ.10లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జిమ్‌లో పుల్ చైర్, ఆటమ్ స్వింగ్, రోయింగ్ మిషన్, ఏయిర్ వాల్కర్, ఎల్లిప్టికల్ ఎక్సర్‌సైజర్, లెగ్ ప్రెస్, సీటెడ్ ఛెస్ట్ ప్రెస్, సిట్టింగ్ అండ్ స్టాండింగ్ ట్విస్టర్ వంటి పరికరాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సిరెడ్డి, సలగల రమేష్, కె.వెంకట్రావ్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్‌వెస్లీ, ఫిట్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 17 మంది మైనింగ్ అధికారుల బదిలీలు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో మైనింగ్ విభాగంలో పనిచేస్తున్న 17 మంది అధికారులను బదిలీ చేస్తూ జీఎం పర్సనల్ ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ జీఎం కందల రఘుకుమార్‌ను ఆర్జీ రీజియన్ సేఫ్టీ విభాగానికి, అడిషనల్ జీఎం దెబ్బులాల్ బైద్యను ఆర్జీ1 ఏరియాకు, పురుషోత్తం రెడ్డిని శ్రీరాంపూర్ ఏరియాకు, శ్రీనివాస్‌ను శ్రీరాంపూర్ ఏరియాకు, బండి సత్యనారాయణను అడ్రియాలా ప్రాజెక్టుకు, శ్రీధర్‌ను ఆర్‌కే 7 ఇంక్లైన్‌కు, సాయిప్రసాద్‌ను ఆర్జీ1 ఏరియాకు, వెంకటేశ్వర్లును శ్రీరాంపూర్ 1కే 1ఏ ఇంక్లైన్‌కు బదిలీ చేశారు. కృష్ణాచారీని ఇల్లెందు ఏరియాకు, బ్రహ్మాజీరావును ఎస్ఆర్‌పీ ఓసీ2కు, సుధీర్ జయవంత్‌రావును మంద మర్రికి, దొండేటి రమణారెడ్డిని మణుగూరు ఏరియాకు, మహేందర్‌రెడ్డిని ఆర్జీ2 ఏరియాకు, జర్పుల శంకర్‌ను కొత్తగూడెం ఏరియాకు, జి.లక్ష్మణ్‌ను మణుగూరు ఏరియాకు, సునీల్‌కుమార్‌ను మణుగూరు పీకేవోసీకి, జయంత్‌కుమార్‌ను అడ్రియాలా ప్రాజెక్టుకు బదిలీ చేశారు.




# దేశభక్తి కలిగిన సంఘం డివైఎఫ్ఐలో సభ్యులుగా చేరుదాం

### -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

భారత ప్రజాతంత్ర దినోత్సవ డివైఎఫ్ఐ దేశభక్తియుతమైన సంఘమని, సంఘంలో సభ్యులుగా చేరి దేశాలు రక్షించుకుందామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా పిలుపులో భాగంగా స్థానిక ఖమ్మం 1 టౌన్ ప్రాంతంలో డివైఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సభ్యత కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ.. ఈనెల 20 నుంచి మార్చి 5వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత క్యాంప్‌ని నిర్వహించనున్నట్లుగా అన్ని గ్రామ, మండల కమిటీ సభ్యత క్యాంపియన్‌లో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వం క్యాంపియన్ ఖమ్మం వన్ టౌన్‌లో తుమ్మలగడ్డ, చర్చి కాంపౌండ్, జడ్పీ సెంటర్, బోనకల్ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి శ్రీను, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు, డివైఎఫ్ఐ నాయకులు షేక్ నాగులు మీరా, రెహమాన్, అజ్మీర్, రమణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## మేజర్ బాక్స్ డ్రైన్ పూడిక పనులను పరిశీలించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

బుధవారం ఉదయం 41వ డివిజన్ కవిరాజ్ నగర్ రోడ్ నెం.6 నుండి, సీక్వెల్ రోడ్ మిని ట్యాంక్ బండ్ ఏరియాలోని మేజర్ బాక్స్ డ్రైన్ పూడిక పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని సీక్వెల్ రోడ్‌లోని మొత్తం మేజర్ బాక్స్ డ్రైన్స్‌లోని సిల్ట్‌ను తొలగించాలని జవాన్ సంపత్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్‌గా సంపత్‌కుమార్ బాధ్యతలు



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయానికి సహాయక కమీషనర్‌గా సంపత్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. సంపత్‌కుమార్ నల్గొండ జిల్లా నుండి బదిలీ అయ్యి ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయానికి పూర్తి స్థాయి అసిస్టెంట్ కమీషనర్‌గా విధులు నిర్వహించనున్నారు. సిద్దిపేట కమీషనర్‌గా నల్గొండ కమీషనర్‌గా విధులు నిర్వహించి, బదిలీపై ఖమ్మం కార్పొరేషన్‌కు అసిస్టెంట్ కమీషనర్‌గా బదిలీపై వచ్చారు.

## మార్కుల పేరుతో విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి




### -పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

తగ్గిన ఒక్కో మార్కుకు ఒక్కో దెబ్బ అంటూ విద్యార్థులపై దాడి చేసిన ఉపాధ్యాయుడుపై చర్య తీసుకోవాలని పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. స్థానిక నగర కమిటీ సమావేశంలో వెంకటేష్ మాట్లాడు తూ.. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను పాఠశాల గదిలోకి బంధించి గదికి బేడం వేసి చేతి కర్రతో పెత్తులతో విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డాడిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసు కుందని, ఘటనపై పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నా మని అన్నారు. ఉపాధ్యాయుడు కొట్టిన దెబ్బలకు తట్టుకోలేక విద్యార్థులు హాస్టల్ ఆవరణను వదిలి బయటకు పరుగులు తీయడం వలన విద్యార్థులకు చేతులకు, కాళ్ళకు గాయాల పాల య్యారన్నారు. కావున తక్షణమే విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, పృధ్వి, విష్ణు, నాగుల్ మీరా, వాసు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టుల ఏర్పాటు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 – ప్రభాతవార్త:**

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశాల మేరకు చెక్‌పోస్టుల ఏర్పాటు చేశారు. జిల్లాలో అక్రమ ఇసుక గనులు, ఖనిజాల రవాణా, పొరుగు రాష్ట్రాలు, జిల్లాలో భారీ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన

జిల్లా కలెక్టర్ యంత్రాంగం, అక్రమ ఇసుక, కంకర రవాణా, జాయింట్ ఇన్స్పెక్షన్ బృందాలను రెవెన్యూ, పోలీస్, ఆర్డీవో, మైనింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గోదావరి నది, దాని ఉపనదులు జిల్లాలోని వివిధ మండలాల గుండాల వెళ్తున్నాయని, తాపీ పని సమయంలో భారీ ఇసుకను నిల్వలు,

ఇప్పుడు జిల్లాలో నాణ్యమైన ఇసుక ఖనిజాలు అందబాటులో ఉన్నాయని, చెక్‌పోస్టుల వద్ద అక్రమ ఇసుక రవాణా, 24/7 కట్టుదిట్టమైన నిఘాను విధించడానికి సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.



## ఈవిఎం కమిషనింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ శ్రీరామ్, మదన్‌గోపాల్

**ఖమ్మం,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ః**

రానున్న పార్ల మెంట్ ఎన్నికల దృష్ట్యా ఈవీఎం కమిషనింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్దాయి మాస్టర్ ట్రైనర్స్ కె శ్రీరామ్, మధ న్‌గోపాల్‌లు బుధ వారం పేర్కొ న్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గస్దాయి, మండల స్దాయి మాస్టర్ ట్రైనర్స్, పీవో, ఏపీవోలకు బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్, కంట్రోల్ యూనిట్‌ల అమరిక, పనితీరు, మెక్‌పోల్, పోలింగ్ సమయంలో వచ్చే సమసల్యపై అవగాహన కల్పించారు. అనంతరం పోలింగ్ రోజు పోలింగ్, మాక్‌పోలింగ్ సమయంలో నిర్వర్తించవలసిన విధులు, నింపవలసిన పత్రాలపై వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణకు సంబందించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అదికారి విజయనిర్మల, మాస్టర్ ట్రైనర్స్, పీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### ఇన్ఫెక్షన్ రాడ్‌ను తొలగించి శస్త్ర చికిత్స చేసిన వైద్యులు

**పెనుబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెనుబల్లిలోని ప్రభుత్వా సుపత్రిలో ఓ నిరుపేదకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. నల్గొండ జిల్లా హుజుర్‌నగర్‌కు చెందిన పల్లెపు గోపి అనే యువకుడికి రెండు సంవత్సరాల క్రితం హైద్రాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురై కుడి కాలు విరగడంతో శస్త్ర చికిత్స చేసి రాడ్‌ను వేశారు. ప్రస్తుతం తనకు ఎవ్వరు లేకపోవడంతో పెనుబల్లి మండలంలోని వియం. బంజర్ గ్రామంలోని ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవిస్తున్నాడు. గత ఆరు నెలలుగా అతని కుడి కాలువకు రాడ్ ఇన్ఫెక్షన్ సోకి చీము కారి నొప్పితో బాధపడుతున్నాడు. తాత్కాలికంగా మందులు వాడుతూ ఉపశమనం పొందుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో నడవలేకపోతున్నాడు. రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వరుణ్‌ను సంప్రదించాడు. అతని బాధను చూసిన వైద్యుడు వెంటనే ఆపరేషన్‌కు కావాల్సి న పరీక్షలు చేయించి, ఆరోగ్యశ్రీ ద్వారా వెంటనే ఆపరేషన్ నిర్వహించి ఆ యువకుడి కాలులో ఉన్న రాడ్‌ను తొలగించి, ఇన్ఫెక్షన్‌కు శుభ్రం చేశారు. కొన్ని వేల రూపాయలు ఖర్చు పెడితే కాని అవ్వని శస్త్ర చికిత్స ను ఉచితంగా నిర్వహించి ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న సేవలను ప్రజలకు మరోసారి తెలిసేలా ట్రీట్మెట్ అందిస్తున్నారు. బాధితుడు గోపికి ఎవ్వరూ లేకపోవడంతో హోటల్‌లో పనిచేస్తూ రోజు కూలీలతో బతుకుతున్నానని కాలు ఇన్ఫెక్షన్ అయి కొన్ని నెలల నుండి బాధపడుతున్నానని, పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి వెళి అక్కడ ఉన్న ఆర్థోపెడిక్ డాక్టర్ వరుణ్‌ను కలిశానని, వెంటనే ఆయన స్పందించి ఆపరేషన్‌కు కావాల్సి న టెస్ట్‌లు చేయించి సర్జరీ నిర్వహించారని, ప్రభుత్వాసుపత్రిలో నాకు ఇలాంటి ఆప రేషన్ చేస్తారని అసలు ఊహించలేదని, నా బాధను, పరిస్థితిని చూసి వెంటనే స్పందించి ఆపరేషన్ చేసిన డాక్టర్ వరుణ్‌కు కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.




# 29న శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి తిరు కళ్యాణమహోత్సవం

అశ్వాపురం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త. మండలపరిధిలోని నెల్లిపాకబంజరలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత స్వయంభూ శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి 20వ వార్షిక తిరుకళ్యాణ మహోత్సవం ఈ నెల 29న గురువారం ఉదయం 10.53గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి పరాంకుశం కృష్ణమాచార్యులు మరియు ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు తెలిపారు. 27న మంగళవారం ఉదయం 9.30గంటలకు స్వామివారికి అభిషేకం, పెండ్లికొడుకును చేయుట, దంపతి తాంబూలాలు కార్యక్రమాలు నిర్వహిస్తారని, 28న బుధవారం ఉదయం 7.02గంటలకు గోపూజ గణపతి పూజ పుణ్యాహవచనం కంకణపూజ పంచగవ్య ఆరాధన ప్రాసన కలశ ఆరాధన యంత్రపూజ గణపతి హోమం మృత్యుంజయ హోమం చండీహోమం మహాశాంతి హోమం మహా పూర్ణాహుతి తీర్థప్రసాద వినియోగం, 11.15గంటలకు స్వామివారికి పొంగలు ఉత్సవ నివేదన సాయంత్రం 6.03గంటలకు విశ్వక్సేన పూజ పుణ్యాహవచనం కంకణపూజ ధారణ అఖండ దీపారాధన మేధినీ పూజ అంకురారోహణ వాస్తుపూజ వాస్తుహోమం ధ్వజపట ప్రతిష్ఠ గరుడ ప్రసాదం ధ్వజారోహణం మంగళ నీరాజనాలు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరుపబడుతాయని, 29న గురువారం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ బాలభోగము పారమార్థిక హోమం సర్వదైవత్య హోమం పూర్ణాహుతి తలంబ్రాలు కలుపుట ఎదుర్కోలు ఉత్సవం 10.53గంటలకు శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం అన్నసంతర్పణ సాయంత్రం గరుడపూజ ధ్వజారోహణం గరుడ ముద్దలప్రసాదం శయనాదివాసం తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అనుగ్రహం పొందగలరని కోరారు.



## పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

### -మణుగూరు మండల వ్య.కా.స నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్రపల్లి సాంబశివరావు, బొల్లం రాజు అన్నారు. బుధవారం వారు మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఉపాధి కూలీల శ్రమను దోపిడి చేస్తున్నాయని అన్నారు. మండలంలో అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో కూలీల సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



మణుగూరు మండలం తోగ్గూడెం మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకుని భక్తులకు మణుగూరు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, సీఐ ఎస్ సతీష్‌కుమార్‌లు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. ఈనెల 23 వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :

మణుగూరు మండలం తోగ్గూడెం మినీ మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు సీఐ ఎస్. సతీష్‌కుమార్ ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తనుగుల శ్రీను, కిరణ్, సురేష్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.




## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన జాకప్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మంగళవారం రాత్రి జీటీ ఎస్ఎస్ఎస్ అధినేత బిషప్ జాకప్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఎమ్మెల్యే పాయంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం కలిసి అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉండాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సీ.త్యాగరాజన్, వి.కృష్ణంరాజు, సామా శ్రీనివాసరెడ్డి, గట్టయ్య, ముత్తేశ్వరరావు, రాములు, షాబుద్దీన్, శ్రీనివాస్, రామకృష్ణ, కుమారస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్టు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని బుర్రవేముల గ్రామశివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు బుర్రవేములకు చేరుకోగా అక్కడ నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారు పోలీసుల రాకను గమనించి పారిపోయారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.4వేలు, 2 ద్విచక్రవాహనాలు, పేకాట కార్డ్సును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ అశోక్‌కుమార్ తెలియజేశారు.

## చట్టసభల్లో వాటాకై బీసీ మహాపాదయాత్రను విజయవంతం చేయండి

### -ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సకల సామాజిక రంగాలలో మేము ఎంతమందిమో మాకు అంత వాట కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా చట్టసభల్లో బీసీ వాట సాధన కోసం మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్‌పల్లి నుండి మార్చి ఒకటి నుడి జరుగు బీసీ మహాపాదయాత్రలో ప్రజలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే చట్టసభల్లో సమాన వాటతో మాత్రమే సాధ్యమవుతుందని, ఆ వాటా కోసం పోరాటాలకు పుట్టినిట్లు, వీరులను కన్న తెలంగాణ గడ్డ నుండి ప్రారంభమై బహుజన వీరుల ఉద్యమ ప్రాంతాలను సందర్శిస్తూ సాగే ఈ యాత్ర దేశవ్యాప్తంగా కొనసాగించి అంతిమంగా చట్టసభల్లో వాటా సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ వెలుగు వనితక్క మాట్లాడుతూ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న బీసీలకు పాలనలో వాటా మాత్రం దక్కడం లేదని, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ఉన్నాయని ఆదిపత్య కులాలు అధికారం హస్తగతం చేసుకున్నారని నిత్యం శ్రమలో పాల్గొనే బీసీలకు మాత్రం ఎలాంటి రిజర్వేషన్లు లేక అధోగతి పాలవుతున్నారని అన్నారు. చట్టసభల్లో వాటా సాధన కోసం బీసీ వీరులైన పండగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్నలను స్ఫూర్తిగా తీసుకొని చేస్తున్న బీసీ మహాపాదయాత్రలో మహిళలు, యువత ఉద్యమకారులు, ప్రజా సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రైటర్స్ వింగ్ నాయకులు డా.చిత్రం ప్రవీణ్‌కుమార్, ఓబీసీ జాక్ రాష్ట్ర నాయకులు ఏటిగడ్డ అరుణక్క, చాపర్తి కుమార్, గాద్దె పద్మజా దేవి, దిడ్డి ధనలక్ష్మి, సద్గుణ, న్యాయవాది కూనూరు రంజిత్‌గౌడ్, వివిధ సంఘాల నాయకులు ఐతం నగేష్, న్యాయవాది రాచకొండ ప్రవీణ్‌కుమార్ సిద్దిరాజుయాదవ్, గోదుమల కుమారస్వామి, కూరాకుల భారతి, చంటి ముదిరాజ్, సూర ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో ఉల్లాసంగా ఫేర్‌వెల్ డే

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు పార్టీ ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రయివేటు కళాశాలలకు దీటుగా ప్రతి ఏటా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. పరీక్షలకు కొద్ది సమయమే ఉన్నందున విద్యార్థులు శ్రద్దతో చదవాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయంలో సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య ఎంతో కీలకమైందని విద్యార్థులు ఉత్తీర్ణను కొలమానంగా కాకుండా మంచి మార్కులను సాధించే విధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎండీ ఖాసీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జాన్, ఏ.వీరభద్రం, సీహెచ్ బానుప్రసాద్, సోమేశ్వర్‌రావు, జగన్ పాల్గొన్నారు.










# మహాభోగ్ భండారో సద్భావన్ సభను విజయవంతం చేయండి...

## సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ పిలుపు

**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ,జయంతి వేడుకలలో భాగంగా కామేపల్లి రైతు వేదికలో ఈ నెల 24న ఉదయం 9గంటలకు మహాభోగ్ భండారో సద్భావన్ సభను నిర్వహిస్తున్నట్లు కామేపల్లి మండల సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఉపాధ్యక్షులు బానోతు ఉపేందర్‌నాయక్, గౌరవాధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్, మాజీ సర్పంచ్ లు అజ్మీర అర్జున్, అజ్మీర రాందా స్‌నాయక్, భూక్యా శ్రీనునాయక్‌లు బుధవారం తెలిపారు. సభ విజయవంతం కోరుతూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార పోస్టర్లను తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ చేతుల మీదుగా లాంఛనంగా ఆవిష్కరింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, ఎల్‌హె చ్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి



గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీపీ బానోత్ సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్ తదితరలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, గిరిజనులు, మహిళలు, యువజనులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిభాయ్, బానోత్ దేవిలాల్‌నాయక్, ఆంగోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి నూరుశాతం మార్కులు సాధించాలి

## ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వీ.రామారావు అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథులు మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, ఎమ్మార్సీ ప్రభాకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి 10/10 వచ్చేలా మన స్కూల్ పేరు నిలపెట్టాలని అన్నారు. అనంతరం గ్రామస్తుడు సీతారామారావు మాట్లాడుతూ .. మన పాఠశాలలో చాలా మంది చదివి విద్యావంతులుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో పాఠశాల బాగోగులు కోసం అహర్నిశలు శ్రమించి, పాఠశాల శాతాన్ని పెంచే విధంగా సహాయసహాకారాలు అందిస్తామని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ మిగిలిన తరగతి పిల్లలకు కరచాలం చేసుకుంటూ తమ తమ భావాలను వ్యక్తపరిచి సంతోషాన్ని, కాస్త బాధని తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, సరిత, గ్రామస్తులు యలమంచి శ్రీనుబాబు, బైరెడ్డి సతీష్, నక్క సత్యనారాయణ, కరుకు, నర్సింహారావు, టీచర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గురుదేవ్ విద్యార్థుల ఘనత

## -తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం

**చర్ల, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం గురుదేవ్ విద్యాలయంలో చిగురుమళ్ల శ్రీనివాస్ రచించిన తెలుగుభాష శతక పద్యార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లోరిగూడెం ఉన్నత పాఠశాల తెలుగు భాషా ఉపాధ్యాయులు మామిడి రమేష్ మార్గదర్శకత్వంలో ప్రధానోపాధ్యాయులు హెచ్.గిరివెంకట ప్రసాద్ అకడమిక్ కో.ఆర్డినేటర్ ఎం.వీ.సుబ్రహ్మణ్యం ప్రోత్సహంతో తెలుగు ఉపాధ్యాయులు ఎస్.విశాల, ఎం.విజయరాణి, ఏ.హేమలత, కుమారి, పీ.సంధ్య, కే.నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో 2వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు 110 మంది విద్యార్థులు 101 పద్యాలను కేవలం 16 నిమిషాల వ్యవధిలో పదార్చన చేసి అత్యధ్భుతమైన ప్రదర్శనలు చేశారు. దీనికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ చింతపట్ల వెంకటాచారి, గుజ్జారి శ్రీర్ ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ నుండి వచ్చిన పర్యవేక్షకులు వడుగు నాగపద్మిని విద్యార్థులను ప్రశంసిస్తూ గురుదేవ్ విద్యార్థులు తెలుగు



బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందినట్లుగా ప్రకటించారు. గుంపుల యశంత్, దంగేటి సురేందర్‌లు మాట్లాడుతూ .. గురుదేవ్ పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థులు ప్రతిభను వెలికి తీసేలా తీసుకుంటున్న శ్రద్ధను ప్రశంసిస్తూ తెలుగు భాష శతకాన్ని ఇంత అర్ధవంతంగా పాడిన విద్యార్థిని, విద్యార్థులను అబినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఝుంకీలాల్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి వెంకటప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# రేషన్ లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దు

## తహసీల్దార్ సూర్యనారాయణ





**పినపాక, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
మండల వ్యాప్తంగా రేషన్ షాపు దుకాణాల్లో రేషన్ లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా చూడాలని మండల తహసీల్దార్ తోట సూర్యనారాయణ ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రేషన్ డీలర్లతో తహసీల్దార్లు సూర్యనారాయణ సమావేశం నిర్వహించారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తహసీల్దార్‌కు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు తెలిపిన సమస్యలపై రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లతో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుదారులు ఈ కేవైసి అప్డేట్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కెవైసి డీలర్ల దగ్గరున్నఈ పాస్ మిషన్‌తో చేయాలని, మీ సేవకుకార్డుదారును పంపవద్దన్నారు. ఏదైనా కుటుంబ సభ్యునికి వేలిముద్ర పడక సమస్య తలెత్తినట్లయితే తమ రేషన్ షాప్‌లో ఉన్న ఐరిష్ యంత్రం సాయంతో ఈ కెవైసి చేయాలని డీలర్లను ఆదేశించారు. రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని ఎమ్మార్వో డీలర్లన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు ప్రకాశ్, సాంబశివరావు, శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణ సాగర్ సెక్రెటరీ నవీన్‌కు వీడ్కోలు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయతీలను ఏర్పాటు చేయగా, బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణ సాగర్ నూతన గ్రామపంచాయతీగా ఆవిర్భవించడం జరిగింది. కృష్ణ సాగర్ తొలి సెక్రటరీగా నవీన్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయగా జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జి, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ ఆధ్వర్యంలో సెక్రెటరీ నవీన్‌కు శాలువాతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. అనంతరం నూతనంగా వచ్చిన సెక్రటరీ నాగిరెడ్డికి పుష్పగుచ్చం అందజేసి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకర్ల పగడయ్య, సుశీల రాజేష్, హనుమంత్, రాముడు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు వేయండి మహాప్రభో!!



దమ్మపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మండల కేంద్రం దమ్మపేట ప్రధాన సెంటర్‌కు కూతవేటు దూరంలో గల వీధిలో సిమెంట్ రోడ్డు లేక పోవడంతో ఆ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని బాలాజీ వెనుక, ఎస్‌బిహెచ్ బ్యాంక్ ఎదురుగా గల వీధిలో దాదాపు 140 మీటర్ల మేర రహదారికి గత ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరి చేయిస్తాయని తెలిపారు. ఈక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి కక్కిరాల రాము ఇంటి వద్ద నుండి జివిఎస్‌ఎన్ రాజు ఇంట వరకూ మరియు జల్లారపు శ్రీను ఇంటివైపు వరకూ 140మీటర్లకు సిసి రోడ్డు వేసేందుకు పని అంచాన కూడా వేశారు. అయితే సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో సిసి రోడ్డు మంజూరి చేసే విషయంలో మోకాళ్ళు అడ్డుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో స్థానికులు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి సిసి రోడ్డు కొరకు వినతిపత్రాలు అందజేసి మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే తోపాటు స్థానిక బిఆర్‌ఎస నాయకులు కూడా తప్పనిసరిగా అయిపోతుందని వాగ్దానాలు చేసినప్పటికి మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మాత్రం కార్యరూపం దాల్చలేదు. కనీసం పట్టించుకున్న వారు లేదని ఆరోపణలు తీవ్రంగా గత నాయకులపై వినిపిస్తుంది. ఇక నూతన ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం సిసి రోడ్డు పోస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మట్టిరోడ్డు కావడంతో స్థానికంగా నివశించే వారు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే ఇక అంతే సంగతులు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు ఇక్కడ సిసి రోడ్డు మంజూరి చేయించి వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ క్రమంలో స్థానికులు ప్రస్తుత ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఎన్నికల సమయంలో ఇక్కడ సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మా ప్రాంతంలో సిసి రోడ్డు వేపించాలని కోరారు. ఈ విషయంపై ప్రస్తుత ఎమ్మెల్యే జారె దృష్టిసారించి సిసి రోడ్డు ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుక
### హాజరైన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. ఇంటర్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వ కళాశాలకు గుర్తింపు తీసుకురవాలన్నారు. అశ్వారావుపేటలో డిగ్రీ కళాశాల కొరకు, దమ్మపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకు తాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇటీవల వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత విద్యార్థులు ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా



పలువురికి ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ సాగర్, విశ్రాంత ఉపాధ్యాయులు యుఎస్ ప్రకాషరావు, కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




అశ్వారావుపేట టౌన్,ప్రభాతవార్త:
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత అధ్యక్షతన భాషోపాధ్యాయులు జాన్ కాంతారావు, కె బాలస్వామి, పుల్లయ్యల ఆధ్వర్యంలో జరిపిన వేడుకల్లో విద్యార్థులకు భాషా పాటవ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం హరిత మాట్లాడుతూ మాతృభాషను మర్చిపోతే తల్లిని మర్చిపోయినట్లేనని మాతృభాష పరిరక్షణ కోసం యెనెస్కో ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషాదినోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఏ భాష అయిన మనుగడలో లేకపోతే చివరకు భాషతో పాటు ఆ జాతే అంతమయిపోతుందని అన్నారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా కొన్ని భాషలు అంతమైపోయాయని రాబయే తరంలో మన తెలుగుభాషను పరిరక్షించే బాధ్యతను విద్యార్థులుగా మీపైననే ఉందని అన్నారు. సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ మాతృభాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలతో పాటు విషయాంశాలపై కూడా పట్టు సాధించగలమని తెలుగుభాష గొప్పతనం గురించి ఇతర దేశాలలో కూడా చర్చలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థిదశలోనే కవిత్వం, కథలు వ్రాయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల అభివృద్దే నా లక్ష్యం - జారే
### జాతర ఏర్పాట్లపై సమావేశం

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త
జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న అన్నపురెడ్డిపల్లి మండల అభివృద్దే తన లక్ష్యమని స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. బుధవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం త్వరలో జరుగనున్న జాతర ఏర్పాట్లపై అధికారులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాతరలు నిర్వహించేందుకు గ్రామస్తులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. శ్రీబాలాజీ బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాటుకు గ్రామస్తులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. తెలంగాణా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయటం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా, భక్తి భావన కలిగిన వారు మాత్రమే ఉత్సవ కమిటీలో ఉంటారన్నారు. అలాగే



మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్‌తో పాటు గ్రామంలోని కుమ్మరికుంటను మినీ ట్యాంకు బండ్‌గా, పెంట్లం నుండి వెంకటాపురం క్రాస్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు, అన్నపురెడ్డిపల్లి నుండి పెనగడప క్రాస్‌రోడ్డు వరకు డబుల్ రోడ్డు, మండల కేంద్రంలో వైద్యశాల ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు తెలియజేశారు. తెలంగాణా ప్రభుత్వ సహకారంతో అన్నపురెడ్డిపల్లి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులతో పాటు, మండల ప్రజలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులతో పాటు, ఆలయ సిబ్బంది, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జారె
### శరీరం కాలిన చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మండల పరిధిలోని కుదుములపాడులో అగ్నిప్రమాదానికి గురైన బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం పరామర్శించారు. అగ్నిప్రమాదంలో శరీరం కాలిపోయిన పూనెం మీనాక్షిని జారె పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా మీనాక్షికి మెరుగైన వైద్యం నిమిత్తం అశ్వారావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు సంకురాత్రి సతీష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రూ.32వేలుకు మరో రూ.10వేల రూపాయలను జారె ఆదినారాయణ కలిపి బాధిత కుటుంబాన్ని అందజేశారు. వెంటనే చిన్నారికి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌ను పురమాయించి ఖమ్మం వైద్యశాలకు పంపించారు. చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం చేసిన సతీష్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## దురదపాడులో అరుణోదయ కళాకారులకు శిక్షణ



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:
మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరుగుతున్న మూడు విప్లవ పార్టీల ఐక్యతా మహాసభల్లో పాల్గొనేందుకు గాను మండల అరుణోదయ సాంస్కతిక కళాకారుల బృందం సిద్ధమౌతుంది. ఈ నేపథ్యంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కళాకారులకు శిక్షణ ఏర్పాటు చేయగా బుధవారం మండలంలోని దురదపాడు గ్రామంలో ప్రారంభమైంది. పాల్వంచ డివిజన్ సభ్యురాలు కారం తులసి జెండా ఆవిష్కరించి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖమ్మంలో జరుగు జాతీయ ఐక్యతా మహాసభల్లో ప్రజలను ఆకర్షించే విధంగా కళాప్రదర్శనలు ఉండాలన్నారు. ఈ మూడు రోజులు శిక్షణ పొంది ఖమ్మంలో జరిగే సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, నూప భాస్కర్, వాసం బుచ్చిరాజు, పండ ముత్యాలు, కుంజా అర్జున్, బాడిస లక్ష్మణ్‌రావు, కుంజ లక్ష్మి, గంగరాజు, లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి అర్చక సంఘం కృతజ్ఞతలు

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అర్చకుల జీతాలను ఒకేసారి విడుదల చేసిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల అర్చకసంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ స ందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధూప, దీప, నివేదన అర్చకసంఘ అధ్యక్షులు కలిశపూడి వెంకటదుర్గ అంజనీకుమార్ శర్మ మాట్లాడుతూ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మ కృషితో తమ పెండింగ్ వేతనాలను ముఖ్యమంత్రి విడుదల చేశారన్నారు.

# చిరకాల వాంచ గిరిజనుల స్వప్నం నెరవేరిన వేళ

## ఏంతటి కష్టమైనా ప్రజా పాలన ప్రభుత్వం భరిస్తుంది.... సేవాలాల్ గొప్పతనం దేశం మొత్తం చాటి చెప్పాలి... వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్

**కారేపల్లి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

గిరిజనులు చిరకాల వాంఛ అయిన సేవాలాల్ జయంతిని ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఆప్షన్స్ సెలవుగా ప్రకటించిందని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కారేపల్లిలో నియోజకవర్గస్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్‌కు గిరిజన ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు, మండల గిరిజన ప్రజలు స్థానిక సినిమా హాల్ సెంటర్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి నృత్యాలు చేసుకుంటూ ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. స్థానిక బస్టాండ్ సెంటర్ మీదుగా శ్రీలక్ష్మి నర్సింహా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా వైఎస్ఎన్ గార్డెన్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి గిరిజనులకు ఎంతో ప్రీతిపాత్రమైన భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో తయారుచేసిన పాయసం, నెయ్యిని అగ్నికి నైవేద్యంగా సమర్పించి గిరిజనులందరూ, పశుపక్షాదులు, ఆరోగ్య అష్ట ఐశ్వర్యాలు కలగాలని పూజలు నిర్వహించారు. అనంతరం లైవ్ జిల్లా నాయకుడు బానోతు బాలు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్న సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఇతర గిరిజనుల ఎమ్మెల్యేతో ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసి గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ జయంతి ప్రాముఖ్యతను తెలపాలన్నారు. గత ప్రభుత్వం అధికారికంగా సెలవులు ప్రకటించకుండా గిరిజనులను విస్మరించిందని ప్రజల ప్రభుత్వం అయినా కాంగ్రెస్ ఆ పని చేయకూడదని రేవంత్‌రెడ్డికి ప్రత్యేకమైన విన్నపం చేశామన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే ఆప్షనల్ సెలవుదినంగా ప్రకటిస్తూ జీవో విడుదల చేశారన్నారు. గిరిజనుల కోసం ఎటువంటి పని చేయడానికి అయినా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ చిన్న విన్నపంతో స్పందించిన ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజమైందన్నారు. కారేపల్లిలో సేవాలాల్ ఆలయానికి స్థలం కావాలని పలువురు కోరడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ స్థలం ఉంటే సర్వే చేసి వివరాలు పంపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. స్థల సర్వే విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి తగాదాలు లేకుండా ఉన్న ప్రభుత్వ భూమిని మాత్రమే సూచించాలని కోరారు. గిరిజనులందరూ సంత్ సేవాలాల ప్రాముఖ్యతను, సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏ పదవులలో ఉన్న మూలాలు మర్చిపోకుండా బంజారాలు ప్రవర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరిబాయి, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, తహశీల్దార్ ఎస్ సంపత్‌కుమార్, ఎంపీడీవో జి సురేందర్, గిరిదావర్ సామినేని నర్సింహారావు, సింగరేణి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు , సేవాలాల్ జయంతి వేడుకలను మండల అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, గౌరవాధ్యక్షుడు కేలోత్ రాములు, గౌరవ సలహాదారుడు గుగులోతు భీముడు నాయక్, కన్వీనర్ దారావత్ వినోద్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరునాయక్, గిరిజన నాయకులు రామ్మూర్తి నాయక్, సుశీల భాయ్, రమేష్, రవి ఠాగూర్, ఈర్యా నాయక్, సొమ్లా నాయక్, పూజారి మంతుసేవాలాల్, సురేష్, భూక్యా వీరభద్రం నాయక్, గిరిజన ఉపాధ్యాయులు వీరు, రామకోటి, నరేష్, శ్యామ్‌లాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోళ్ళ రమేష్, మేదరి వీరప్రతాప్, టోనీ టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాగండ్ల జగన్, మంగ్యా నాయక్, మజీద్ జ్యోతి, పద్మ, జూలూరుపాడు, ఏన్కూరు ఎంపీడీవో, తహశీల్దారులు కరుణాకర్‌రెడ్డి, స్వాతి, బిందు, రమేష్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను సన్మానించిన గిరిజన నాయకులు

**కారేపల్లి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కారేపల్లికి విచ్చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సన్మానించిన కార్యక్రమంలో గిరిజన నాయకులు, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రంగారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, భూక్యా రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, గుగులోతు సురేష్, అజ్మీర నాగేంద్ర, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, గుగులోత్ చింటు, జరుపల రవి,



నాయకులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేతిపంపు ప్రారంభం



**వైరా, ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

మండల పరిధిలో తాటిపూడి గ్రామంలో క్రీస్తు సంఘం ప్రార్ధనా మందిరపు ఆవరణలో ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ జిఎస్ఎస్ సంస్థ, గ్రేస్ సోషల్ సర్వీస్ సొసైటీ వారు సంయుక్తంగా బోరు వేసి చేతి పంపును ఏర్పాటు చేయడగా బుధవారం స్థానిక సర్పంచ్ బట్టా భద్రయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీస్తు సంఘ చర్చి ఫాస్టర్ పాపగంటి రాజారత్నం మాట్లాడుతూ తాటిపూడి క్రీస్తు సంఘం చర్చి ఆవరణలో జిఎస్ఎస్ ట్రస్ట్ వారు, గ్రేస్ సోషల్ సర్వీస్ సొసైటీ వారు సంయుక్తంగా బోరు వేయుటకు చేతి పంపు ఏర్పాటు చేయుటకు దేవుని ద్వారా కృప చూపినందుకు ఆయా సేవా సంస్థల వారికి కృతజ్ఞతలు తెలిపి వారి సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ఫాస్టర్స్ బి ఎర్నెస్ట్ పాల్‌జాన్ నరేష్‌లను సంఘస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫాస్టర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అయ్యప్ప స్వామి విగ్రహం

## గరికపాడు గ్రామ సమీపంలో కనిపించిన విగ్రహం విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్న దాచాపురం వాసులు

**వైరా, ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**

వైరా మండలంలోని గరికపాడు నెమలి రహదారి ప్రక్కన బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి విగ్రహం ప్రత్యక్షమైంది. వివరాల్లోకి వెళితే దాచాపురం గ్రామానికి చెందిన శీలం వెంకటకృష్ణారెడ్డి దాచాపురం నుంచి



వైరా వెళుతున్న తరుణంలో గరికపాడు గ్రామ సమీపంలో ఉన్న కల్వర్టుపై అయ్యప్ప స్వామి విగ్రహాన్ని సుమారు అర అడుగెత్తులో ఇత్తడి లోహంతో తయారు చేసిన అయ్యప్ప విగ్రహం చూసిన వెంకటకృష్ణారెడ్డి తను అయ్యప్ప భక్తుడు కావడంతో తన గురువుకి ఫోన్‌చేసి వివరం చెప్పగా ఆ విగ్రహాన్ని తన ఇంటికి తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహం తనకు దొరకడం చాలా సంతోషంగా ఉందన్నారు.




# ఇతర భాషల కోసం మాతృభాషను విస్మరించవద్దు

## స్పెషల్ అదికారి ఝాన్సీ సౌజన్య



**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

ఇతర భాషల ప్రావీణ్యం కోసం మాతృభాషను విస్మరించవద్దని కస్తూరిబా విద్యాలయం ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో కస్తూరిబా విద్యాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పి నృత్యాలు, పాటలు ఆహుతలను అలరింపజేశాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ.... అమ్మ మాటే మాతృభాష, అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కూడా కాపాడుకోవాలని, మనుగడ కోసం ఇతర భాషలను నేర్చుకోవడంలో తప్పులేదని, అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసుకోవాల్సి ఉంటుందని, మాతృభాషను పరిరక్షించుకోవాలని, ఈ కర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మాతృభాషను కాపాడుకుంటునే దాని ద్వారానే తక్కిన భాషల్ని నేర్చుకోవడం, అనంత విజ్ఞానాన్ని పొందడం సరైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం విజయలక్ష్మి, ఎం స్వాతి, ఎస్‌డి నూర్జహన్, జి అన్నపూర్ణ, జి విజయ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి

## పాఠశాల ప్రిన్సిపల్ అక్తర్



**కారేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**

ప్రకృతి ప్రతి మానవునికి అంతర జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని, దానిని సానబెట్టి వెలికి తీయడమే విద్య పని అని, దీనితో పాటు బోధించే పద్ధతుల్లో కూడా మార్పులు అనివార్యమని, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అక్తర్ బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రునిచా కలమందిరంలో బాలల కోసం ప్రదర్శించబడిన ఎగిరే తారాజువ్వలు సినిమాకు తమ విద్యార్థులతో వీక్షించి సినిమాపై సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు విద్యను బోధించే పద్ధతులలో మార్పులు అనివార్యమని తెలియజేస్తూ తల్లిదండ్రులకు ఓ సందేశం ఇవ్వడానికి ప్రయత్నంతో నిర్మించిన కథ అద్భుతమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలని, శాస్త్రీయ దృక్పదం లేని సమాజం అదోగతి పాలవుతుందన్నారు. శాస్త్రియ పురోగతితో ప్రపంచంలో పెను మార్పులు చోటు చేసుకొంటున్నాయని, వాటిని పునికి పుచ్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థులను ఆ వైపునకు ప్రేరేపించే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందన్నారు.

## లక్‌పతి, లోకోస్ యాప్‌లపై విఓఏలకు శిక్షణ



**కల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని విఓఏలకు సంక్షేమ పథకాలను అమలుచేసేందుకు రెండు యాప్‌ల శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం ఫామ్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళా లక్షాధికారి కావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం లక్‌పతి యాప్ ద్వారా గ్రామాల్లో స్వయం సహాయక సభ్యులు, జీవనోపాధుల ద్వారా చేతి వృత్తులు, టైలరింగ్ చిరు వ్యాపారాలు నిర్వహించి లక్షాధికారి కావాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రతి గ్రామం నుంచి 100 మందిని ఎంపిక చేసి ఋణాలను అందజేసి వారిని లక్షాధికారిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు వివరించారు. అదే విధంగా లోగోస్ యాప్ ద్వారా ఆధార్ బ్యాంక్, అకౌంట్ రేషన్ కార్డు యాప్‌లో డౌన్‌లోడ్ చేయడం వలన అనుసంధానం చేయడం వలన ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో అనుసంధానంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం జి. జనార్ధన్, ఏపిఎంలు వెంకట రామారావు, నాగ పుల్లారావు, సిసిలు, అకౌంటెంట్, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రామచంద్రాపురం గ్రామస్థులు

**పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామపంచాయితీలో ఎప్పటి నుంచో అంతర్గత రహదారులు లేకపోగా శాసనసభ్యురాలుగా ఎన్నికైన రెండు నెలల్లోనే గ్రామంలో సీసీ రోడ్లు మంజూరు చేయించడం పట్ల పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్థులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎప్పటి నుంచో ఉన్న సమస్యను పరిష్కరించిన మట్టా రాగమయికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామాలను టీబీ వ్యాధి రహిత గ్రామాలుగా మార్చుదాం



**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

టీబీ నివారణ అధికారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామంలో వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో టీబీ ఫ్రీ పంచాయితీగా మార్చాలనే సంకల్పంతో మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో బుధవారం టీబీ వ్యాధి లక్షణాలు కలిగిన వారి కళ్ళే నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిబి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్, టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ సంజు కుమార్, ఎఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

తల్లాడ మేజర్ పంచాయితీలో పలు రికార్డులను ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయితీకి సంబంధించి మరో పది రికార్డులను కూడా ఏర్పాటు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. అలాగే పనులకు సంబంధించి గ్రామసభలు ఏర్పాటు చేయాలని కోరారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శితో పాటు వేలాద్రి, షేక్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ము, ధూళి లేవకుండా తగు చర్యలు తీసుకోండి



**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని సిపిఎం కార్యాలయం ఎదురుగా నారాయణపురంకి వెళ్ళే మట్టి రోడ్డులో దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నాం అంటూ సామాజిక కార్యకర్త ఎస్వీ రాఘవులు బుధవారం ఎంపిడిఓ చంద్రమౌళి, పంచాయితీ కార్యదర్శి మహేష్‌లకు వినతిపత్రం అందజేశారు. రానున్న రోజుల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ధుమ్ము, ధూళి లేవకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## జక్కంపూడిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని బుధవారం పలువురు పరామర్శించారు. జక్కంపూడి ఇటీవల అనారోగ్యానికి గురికాగా కలకొడిమ సొసైటి చైర్మన్ దిరిశాల నర్సింహారావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఆదూరి దాసూరావు, పోతురాజు కోటయ్య, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, గణేశుల రవి, తవిడిశెట్టి యుగంధర్, మర్సకట్ల బాబూరావు, దుగ్గిన్ని వెంకటయ్య తదితరులు పరామర్శించారు.

# సత్తుపల్లి వార్త

## తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు ప్రారంభం



**కల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి రెండు తెలుగు రాష్ట్రాల కబడ్డి పోటీలను ప్రారంభించారు. కల్లూరు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జ్ఞాపకార్థంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పసుమర్తి మోహన్‌రావు, చందర్‌రావు, నడిపల్లి రాజేష్, గొర్రెపాటి రఘురాం, మాదాల గోపాలరావు, నిర్వాహకులు వీరేందర్, సోనీ, అనిల్, నాగేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పదాన్ని వర్ణక్రమంలో ప్రదర్శించిన విద్యార్థులు



**కల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రతిభా విద్యాలయంలో తెలుగు అను పదాన్ని వర్ణ క్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా వేడుకలు



**తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం జట్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాళ పత్రాలను తయారుచేసి నన్నయ్య, పోతన, కవయిత్రి మొల్ల, బండారు అచ్చమాంబ రూపాలతో తయారై కనువిందు చేశారు. 8వ తరగతి విద్యార్థులు నారీ శక్తి అనే బుర్రకథను అద్భుతంగా ప్రదర్శించారు. సామాజిక చైతన్యాన్ని కలిగిన కాపాడుకుందాం నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయినీ యలగందుల సుచరిత తెలుగు మాట్లాడటం, పొడుపు కథలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం. నర్సింహారావు, మురళీకృష్ణ, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి దక్కేనో...

## పొంగులేటి, తుమ్మల, భట్టి వర్గాలు జోరుగా ప్రయత్నాలు

## మంత్రి పొంగులేటి ఆశీస్సులు పొందే నేత ఎవ్వరో..

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి బిసి (జనరల్)కు రిజర్వుడుగా ప్రభుత్వం ప్రకటించడంతో ఇక్కడి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నామినేట్ పదవి కోసం కాంగ్రేస్ పార్టీకి చెందిన పలువురు బిసి నాయకులు జోరుగా ప్రయత్నాలు సాగిస్తోన్నారు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు కొందరు బిసి నాయకులు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో పైరవీలు సాగిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలో కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ మండలాలు ఉన్నాయి. మొన్నటి వరకు మహిళా రిజర్వుడుగా ఉన్న ఇక్కడి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని బిసి (జనరల్) స్దానంగా రిజర్వు కావడంతో కాంగ్రేస్ పార్టీకి చెందిన మంత్రులు పొంగులేటి, తుమ్మల, భట్టి వర్గాలకు చెందిన బిసి నాయకులు బాగా ఆసక్తిని పెంచుకున్నారు. ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్ పదవిని ఆశిస్తున్న కాంగ్రేస్ బిసి నాయకులలో కూసుమంచి మండలం లోని పెరికసింగారం గ్రామంకు చెందిన సిడిసి మాజీ చైర్మన్ జూకూరి గోపాలరావు, కూసుమంచికి చెందిన అర్వపల్లి జనార్దన్, నేలకొండపల్లి మండలంలోని అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఎనికె జానకిరామయ్య, కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన వెన్నపూసల సీతారాములు, బోదులబండ గ్రామంకు చెందిన కట్టెకోల నాగేశ్వరరావు, నేలకొండపల్లి గ్రామంకు చెందిన మైసా శంకర్, మామిడి వెంకన్న, ముదిగొండ మంలంలోని వల్లభి గ్రామంకు చెందిన వట్టికూటి సైదులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఎవ్వరికి వారే తమకే వ్యవసాయ మార్కెట్ కమిటి నామినేటెడ్ చైర్మన్ పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో ఇక్కడి ఏఎంసి చైర్మన్‌గా గతంలో పదవులు నిర్వహించిన వారు కూడా వ్యవసాయ మార్కెట్ నామినేటెడ్ చైర్మన్ పదవి కోసం ప్రయత్నిస్తుండటం గమనార్హం. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి కోసం ఆశించే ఆశావాదుల సంఖ్య రోజు,రోజుకు క్రమంగా బాగా పెరిగి పోతొంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులు దక్కించుకునే కాంగ్రేస్ బిసి నేత ఎవ్వరనేది రాజకీయ పార్టీల నేతలలో తీవ్ర చర్చనీయంగా మారింది. మొత్తం మీద ఈ వ్యవసాయ మార్కెట్ నామినేటెడ్ చైర్మన్ పదవి ఎవ్వరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే...









# కేజీబీవీని తనిఖీ చేసిన తహాశీల్దార్

## రికార్డులు, రిజిష్టర్లు పరిశీలన

## ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష

## భోజనం చేసి మెనూ అమలు పర్యవేక్షణ

## విద్యార్ధులకు విద్యాబుద్దులపై బోధన



**కామేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**
కామేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు కేజీబీవీని సందర్శించారు. విద్యాలయం నిర్వాహణ, బాలికల హాజరు, సిబ్బంది పనితీరు, విద్యాబోధన, మెనూ అమలు తదితర అంశాలను పర్యవేక్షించారు. రికార్డులు, రిజిస్ట్రర్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్ధులతో కలిసి మధ్యాహ్న సమయంలో భోజనం చేసి మెనూ అమలును పర్యవేక్షించారు. విద్యార్ధులకు విద్యాబుద్దులు బోధించారు. ఉపాధ్యాయ పాత్రను పోషించి రానున్న పరీక్షల నేపథ్యంలో విద్యార్ధులు భయపడవద్దని ఉత్తమ ఫలితాల సాధనకు ఇటు విద్యార్ధులు, అటు ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఆదర్శ ఫలితాలను సాధించి భావి జీవితాన్ని బంగారుమైయం చేసుకోవాలని, విద్యాలయానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు. విద్యార్ధులు కష్టపడి కాకుండా.... ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్ధుల ప్రగతి నివేదికలను పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా సామర్ధ్యాలను అడిగి తెలుసుకుని ప్రశ్నలకు సమాధానాలను సులువైన పద్దతిలో రాబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ స్వాతి, ఉపాధ్యాయులు, ఆర్ఐ సక్రు నాయక్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి కార్యాలయంలో సోషల్ ఆడిట్

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
ఖమ్మం రూరల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి బెల్లం ఉమ అధ్యక్షతన సోషల్ ఆడిట్ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావేదికకు ప్రిసైడింగ్ ఆఫీసర్ సిహెచ్.శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ కుమార్, క్లస్టర్ ఏపిడి శ్రీదేవి, సోషల్ ఆడిట్‌వింగ్ ఏవిఓ పవన్, సూపరిటెండెంట్ శాస్త్రి, అంబుడ్స్‌మెన్ రమేష్, జెక్యూసిఓ అభిలాష్, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌ఫి రమేష్, ఎంపిటిసి కల్లెం వెంకటరెడ్డి, జాస్మిన్ మహమ్మద్, తమ్మినేని మంగతాయి, మండలంలోని ప్రజలు, ముత్యం, కృష్ణారావు, పంచాయతీ



కార్యదర్శులు ఫీల్డ అసిస్టెంట్లు, ఈజిఎస్ సిబ్బంది, ప్రజావేదికకు హాజరయ్యారు.

# జవాన్ కథనానికి స్పందించిన కార్యదర్శికి ధన్యవాదాలు

## గ్రామాభివృద్దికి కార్యదర్శి సేవలు అభినందనీయం

## సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆర్మీ జవాన్, గ్రామస్తులు

**ముదిగొండ,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
మంగళవారం రోజున వివిద ప్రతికలలో ప్రచురించబడ్డ జవాన్ కథనాలకు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన బాణాపురం కార్యదర్శి ఆర్మీ జవాన్ కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని బాణాపురం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ చట్టు కిషోర్ ఢిల్లీలో డ్యూటీ చేస్తూ తమ పిల్లలను బాణాపురం గ్రామంలో చదువు నిమిత్తం ఉంచగా తమ ఇంటి పరిసర ప్రాంతంలో ఇంటి ముందు వీధిలైట్లు వెలగటం లేదని పలుమార్లు కార్యదర్శికి విన్నవించుకున్న స్పందించుకోవడంతో సమస్య తెలిసి వివిధ దినపత్రికల్లో జవాన్ సమస్యపై కథనం బుధవారం రాగా వెంటనే స్పందించింది. తమ ఇంటి ముందు వీధి లైట్లు వేసినందుకు కార్యదర్శికి ఆర్మీ జవాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎప్పుడూ కార్యదర్శి సేవలు మరింత అభివృద్దికి తోడ్పడాలని కోరారు. దీంతో గ్రామంలోని పెద్దలు కార్యదర్శిని అభినందించారు.



# చదువుకుంటే గొప్ప లక్ష్యాలను అధిరోహించవచ్చు

## హ్యూమన్ ఇంజనీర్ నరసింహారాజు కేసిపెద్ది.. గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
క్రమశిక్షణ కలిగి ప్రణాళికా బద్ధంగా చదువకుంటే గొప్ప లక్ష్యాలను అధిరోహించ వచ్చుని హ్యూమన్ ఇంజనీర్ నరసింహారాజు కేసిపెద్ది అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశ్రాల ఖమ్మంలో బుధవారం విద్య, ఉపాధి కల్పన, సమర్ధత, సానుభూతి విలువలు అంశాలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ స్పీకర్, హ్యూమన్ ఇంజనీర్ నరసింహారాజు కేసిపెద్ది మాట్లాడుతూ సమాజంలో నేడు చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వివరించారు. చదువుకుంటే గొప్ప లక్ష్యాలను అధిరోహించ వచ్చుని అన్నారు. అనంతరం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలో తెలుగు హెచ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్ అధ్యాపకులు కె.ఉషారాణి, బి. ర జిత సమక్షంలో జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బోయిన ఝాన్సీరాణి మాటానడుతూ కన్నతల్లిలాంటి మాతృభాషను ఎప్పటికి తక్కువతనంగా చూడొద్దని పరాయి భాషను అవసరం ఉన్నంత వరకే స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్ధులు పాల్గొన్నారు.



# విద్యా వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## కళాశాలలో అభివృద్ధి పనులకు రూ.1 కోటి 75 లక్షలు మంజూరు

## కళాశాల వేడకల్లో ఎమ్మెల్యే డా.రాఘమయి

**సత్తుపల్లి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం వార్షికోత్సవ మరియు ఫేయిర్‌వెల్ పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ హాజరై మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం వివిధ రకాల ప్రభుత్వ పథకాలు అందిస్తుందని మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారెంటీ హామీల్లో మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ పథకాన్ని మహిళలందరూ సధ్వినియోగం చేసుకుంటున్నారని ఎమ్మెల్యే రాఘమయి అన్నారు. మహిళలు ఉన్నత చదువులు చదువుకొని వారి కాళ్లపై వారు నిలబడి తల్లిదండ్రులు మరియు చదువుకున్న కళాశాల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఆకాక్షించారు. చదువు అన్న చదువుకునే వారన్నా మా అత్తయ్య, మాజీ ఎంపిపి స్వర్గీయ డా. మట్టా ఆరోగ్యమ్మకు చదువు అంటే ఎంతో ఇష్టమని, 65 సంవత్సరాల వయస్సులోనే పిహెచ్‌డి పూర్తి చేసిన ఘనత ఆరోగ్యమ్మదని ఆమె అన్నారు. ఆశా స్వచ్చంధ సంస్థ ఆధ్వర్యంలో మట్టా ఆరోగ్యమ్మ జ్ఞాపకార్ధం జూనియర్ కళాశాలకు రూ. 1 లక్ష ఆర్ధిక సహాయంగా విద్యార్థిణుల స్కాలర్‌షిప్ కోసం ఎమ్మెల్యే డా. రాఘమయి కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మీ అందజేశారు. అదే విధంగా ప్రభుత్వ సహకారంతో కళాశాల అభివృద్ది కోసం రూ. 1 కోటి 75 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్బంగా డా. రాఘమయి తెలిపారు. అనంతరం కళాశాలలో విద్యార్ధినీ, విద్యార్థులకు ఇంటర్మీడియట్ గ్రూప్‌లలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఎమ్మెల్యే డా. రాఘమయి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు, కమల్‌పాషా, సుబ్బారెడ్డి, పింగలి సామ్యూల్, గోలి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి రవీంధర్ రెడ్డి, కళాశాల అధ్యాపకురాలు రజియా సుల్తాన, కృష్ణవేణి, కల్పన, అధ్యాపకులు సత్యనారాయణ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### కోర్టు ఆవరణను పరిశీలించిన ఎమ్మెల్యే :

సత్తుపల్లి పట్టణంలోని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ బుధవారం పరిశీలించారు. అనంతరం కోర్టులో లాయర్లు మరియు కోర్టు ఉద్యోగుల యొక్క సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో కోర్టులో ఉద్యోగులు, లాయర్లు ఎదుర్కొంటున్న సమ్యలను ప్రభుత్వ సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని లాయర్లకు మురియు ఉద్యోగులకు ఆమె హామీ ఇచ్చారు.

# లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలి



- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకతాటిపై నడిపిస్తా
- కష్టపడ్డ ప్రతికార్యకర్తకు ఫలితం దక్కుతుంది
- కార్యకర్తలకు నిరంతరం అండగా వుంటా
- రాబోవు రోజుల్లో భవిష్యత్తు మీదే
- ఆత్మీయసమ్మేళనంలో మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం ప్రభాతవార్త ,ఫిబ్రవరి 21:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా అభ్యర్థి ఎవరైనా శక్తి వంచన లేకుండా ఐక్యంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయసమ్మేళనం మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల అనంతరం స్థానిక సంస్థలైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌సిటిసి ఎన్నికల్లో సైతం విజయమే లక్ష్యంగా ఏకతాటిపై నడవాలని నడిపాస్తానని పునరుద్ఘాటించారు. కష్టపడ్డ ప్రతికార్యకర్తకు ఫలితం దక్కుతుందని, కార్యకర్తలకు నిరంతరం అండగా వుంటానని పదవులు కూడా లభిస్తాయని పేర్కొన్నారు. తన ఎన్నికల్లో విజయానికి పాటుపడ్డ తరహాలో లోక్‌సభ, స్థానికసంస్థల ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా కృషి చేయాలని తద్వారా భవిష్యత్తు మీమీదనే ఆధారపడివుందని తెలిపారు. రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా వారితో మమేకమై ఏ ఆపద వచ్చిన ముందుటానన్నారు. రఘునాథపాలెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు తీసుకువెళ్లానని ప్రతిఒక్కరు సమన్వయంతో తనకు సహకరిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో నూతన కమిటీలు అనంతరం మండల కమిటి ఏర్పాటు చేసుకొని జిల్లా కమిటీకి పంపాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలనుండి విచ్చేసిన ప్రజలు త్రాగునీరు, విద్యుత్తు, భూ సమస్యలు, రహదారులు సంక్షేమ పథకాలకు సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలత వ్యక్తం చేస్తు దృష్టి పెడతానని వారికి భరోసా కల్పించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్కెట్ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్, పిసిసి సభ్యులు మహ్మద్‌జావీద్, నాయకులు మలీదు జగన్, గుత్తా వెంకటేశ్వరరావు, సూదగాని గోపయ్య, కిలారు వెంకటరమణ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మాజీ సర్పంచ్‌లు కాపా ఆదినారాయణ, బండి నాగేశ్వరరావు, కేళోతు దేవ్‌సింగ్ ఎంపిటిసిలు యరగొర్ల హనుమంతరావు, మాళోతు లక్ష్మి,వాంకుడోతు విజయదీపక్‌నాయక్, అరివికట్ల ప్రేమ్‌కుమార్, తమ్మినేని నాగేశ్వరరావు, దుంపటి నగేశ్, కోటేశ్‌నాయక్, రామునాయక్, అరివికట్ల సుధీర్, చిన్నానాయక్, మూడ్ శంకర్‌నాయక్, రామ్మూర్తినాయక్, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు

- విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా ముఖ్యం
- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైమ్ ఖమ్మం, ఫిబ్రవరి 21:**




దేశ వ్యాప్తంగా నేరాల నియంత్రణ టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉందని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. బుధవారం ఖమ్మం సిటీ పోలీస్ శిక్షణాకేంద్రానికి నారా యణపేట, రామ గుండం, వికారాబాద్ జిల్లాలనుండి విచ్చేసిన 193మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారక్షణలో పోలీసుల పాత్ర కీలకమని పోలీస్ యూనిఫాం సమాజంపై జవాబుదారితనం పెంచేతుందన్నారు. శిక్షణ అనంతరం సవాళ్లను ఎదుర్కోవాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని నిరంతరం క్షేత్రస్థాయిలో బాధ్యతతో పనిచేయాల్సి వుంటుందన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న మీరందరూ సమాజం పట్ల విశ్వసనీయత పెంచుతూ ప్రజాసేవకు అంకితం కావాలన్నారు. పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్ ఉద్యోగంలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో పరిగణించరాదని వారి దృష్టంతా క్రమశిక్షణఅనేదే చాలా ముఖ్యమని భావిస్తూ గుర్తుంచుకోవాలన్నారు. సమాజానికి అత్యున్నత సేవలందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరిన వారు సక్రమంగా విధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆత్మగౌరవంభంగం కలగకుండా సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో మంచి నడవడిక అలవాటు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కేంద్రంలో అన్నిరకాల మౌలిక వసతులతో పాటు, నైపుణ్యతకలిగిన సిబ్బందితో మంచి శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్‌బి ఎసిపి పివి.గణేష్, యస్‌బి ఎసిపి డి. ప్రసన్నకుమార్, ఎవో అక్తరున్నీసాబేగం, ఆరైలు తిరుపతి, కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐలు అంజలి, వెంకన్న, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

# వనదేవతల జనజాతర



- -గద్దెలను చేరుకున్న సారలమ్మ
- -బొజ్జాయిగూడెం మినీమేడారంలో జనసందోహం
- -జేకే నందిమేడారంలో జీఎం ప్రత్యేక పూజలు
- -నేడు గద్దెలపైకి సమ్మక్క

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం మినీమేడారంలో సమ్మక్క-సారక్క జాతర భక్త జనసంద్రంతో కిటకిటలాడుతుంది. బుధవారం ఉదయం సాంప్రదాయ బద్ధంగా గ్రామస్తులు అమ్మవార్లుకు పసుపుకుంకుమలను, బోనాలను భక్తి శ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రి చిలకలగుట్ట నుంచి సారలమ్మను గద్దెలపైకి చేర్చారు. అమ్మవారిని గద్దెలపైకి తీసుకొచ్చే సమయంలో వనమంతా జనజాతరగా కిక్కిరిసిపోయింది. వంశపారంపర్యంగా కోయజాతికి చేందిన వారు ఈ పూజారులుగా ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ వస్తున్నారు. మినీమేడారంగా ప్రసిద్ది చెందిన బొజ్జాయిగూడెం సమక్క-సారలమ్మలు నమ్మికొలిచే భక్తులకు కొంగుబంగారంగా వరాలను ప్రసాదిస్తుందని భక్తులు పేర్కొంటున్నారు. సారలమ్మ గద్దెలపైకి చేరుకోవడంతో ఇల్లెందు పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారంతా బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మ ఆలయానికి పోటెత్తుతున్నారు. గురువారం తల్లి సమ్మక్క సైతం గద్దెలపైకి రానుండటంతో అసలు గట్టం ముగియనుంది. శుక్రవారం సమ్మక్క-సారలమ్మలు గద్దెలపై కొలువుదీరి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. బొజ్జాయిగూడెంకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

**జేకే నంది మేడారంలో జీఎం ప్రత్యేక పూజలు**

నంది మేడారంగా ప్రసిద్ధి చెందిన జేకే కార్మికవాడలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలను సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనంద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జీఎం, అధికారులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీఎం, అధికారులు ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీఎం మాట్లాడుతూ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, గుడికమిటీ సభ్యులు పోషం, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్, మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్, మణుగూరు రూరల్, సుజాతనగర్, టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364